Published from Kadapa RNI NO:APTEL/25/A1220

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com

ప్రజాభూమి **కావలెను** ప్రజాభూమి

లోకల్ RNI కలిగి ప్రతిరోజు ప్రింటింగ్ అవుతున్న ప్రజాభూమి దినపత్రికకు కడప జిల్లాలో జిల్లా బ్యూరో ఇంచార్జ్ ,మైదుకూరు, బద్వేలు, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, కమలాపురం నియోజకవర్గాలకు నియోజకవర్గ ప్రతినిధులు కావలెను.

ఆసక్తి గల అభ్యర్థులు సంప్రదించండి. చీఫ్ ఎడిటర్

95021 16677

కడప KADAPA

| సంపుటి:01 | సంచిక:239 | గురువారం | ఆగష్టు 07, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల: 3 రూ |
|---|---|---|---|---|---|---|
| Vol.No.01 | Issue No.239 | Thursday | 07 August 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8 | Rs 3\- |

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana

# రేషన్..రేషనే..



**ఆపేది... ఆపేది...ఆగడం మాత్రం కుదరదు**
**"దయలేనిదత్తు" పై అందరూ దయ చూపడమేనా..?**
**చింతలపూడి నియోజకవర్గంలో జోరుగా అక్రమ రవాణా**
**అడ్డుకట్ట వేయలేని స్థితిలో అధికార వ్యవస్థ**
**రామచంద్రుడి దళారుడి అంటే హడలెత్తాలసిందేనట**
**టచ్ చేస్తే టార్చర్ తప్పదంటా..!**
**పట్టుపడేది తక్కువ... తరలిపోయేది ఎక్కువ..**
**ఎమ్మెల్యే,ఎంపి ఎవరి ఆదేశాలైన లెక్కలేని వైనం...**
**డీఎస్ ఓ లకు తెలిసినా దండించలేని స్థితిలో...**

(రామమోహన్ రెడ్డి)

రేషన్ రేషనే...అందించేది పేదవారికే.. తరలిపోయేది మాత్రం ఇతర దేశాలకు మాత్రమే... అధికారులకు తెలియదా అంటే తెలుసు కానీ అడ్డుకోలేని వైనం. కారణాలు అనేకం. ఆ కారణాలు పరిశీలిస్తే అంతా అగమ్య గోచరమే నని చెప్పాలి.ప్రభుత్వం పేదలకే బియ్యం ఇచ్చేది...కాకపోతే వాటి స్వభావం మారి వేరే దేశాలకు వెళ్తాయంతే. ప్రభుత్వ లక్ష్యం మేరకు డీలర్లకు పిడీఎస్ రైస్ పంపిణీ అప్పగించింది.అంతే తప్ప అక్రమ రవాణా అన్నది అనాటి ప్రభుత్వం కంటే కూటమి ప్రభుత్వం లోనే పేదల కడుపు కొట్టి రేషన్ స్మగ్లర్లు కొల్లగొడుతున్న తీరు మాత్రం ఏమాత్రమూ మారలేదని చెప్పడానికి సిగ్గుచేటు గా ఉంది.మంత్రి మనోహర్ మాటలు మనోహరంగా ఉన్నాయనే విమర్శలు వచ్చి పడు తున్నాయి. మూలాలను మరిచి చివరకు వెళ్లి చర్యలు తీసుకుంటామని చెప్పుకొస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఓ మంత్రి అండదండలతో రేషన్ బియ్యాన్ని అడ్డగోలుగా తరలించి అడ్డు అదుపూ లేకుండా బరితెగించిన బడా స్మగ్లర్ రేషన్ డాన్ రామచంద్రుడు చేసిన అరాచకాలు అన్ని ఇన్ని కాకపోయిన

మిగతా 2లో



# సింగపూర్ మంత్రులను సైతం వైఎస్సార్సీపీ బెదిరించింది

**మంత్రివర్గ సమావేశం ముగిసిన అనంతరం రాజకీయ అంశాలపై మంత్రులతో చర్చించిన సీఎం చంద్రబాబు**
**- ఆగస్టు 15న ఉచిత బస్‌ను ప్రారంభ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని సూచన**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
రాష్ట్ర ప్రభుత్వంపై సింగపూర్ ప్రభుత్వానికి సడలిన నమ్మకాన్ని పునరుద్ధరించేందుకు చాలా కష్టపడాల్సి వచ్చిందని సీఎం చంద్రబాబు అన్నారు. అమరావతిలోని సచివాలయంలో మంత్రివర్గ సమావేశం ముగిసిన అనంతరం సీఎం చంద్రబాబు తాజా రాజకీయ అంశాలపై మంత్రులతో చర్చించారు. జగన్ ప్రభుత్వ నిర్వాకం వల్ల సింగపూర్ ప్రభుత్వం భయపడిన తీరు సీఎం వివరించారు. నవంబర్‌లో జరిగే పెట్టుబడుల సదస్సుకు వచ్చేందుకు సింగపూర్ ప్రభుత్వం అంత తేలిగ్గా ఒప్పుకోలేదని తెలిపారు. గత ప్రభుత్వంలో అక్కడకు వెళ్లి సింగపూర్ మంత్రులను సైతం వైఎస్సార్సీపీ బెదిరించిందని మండిపడ్డారు.

ఆటో డ్రైవర్లతో సమావేశం: కేసులు పెడతామని బెదిరించి వాళ్లను భయపెట్టే పరిస్థితి అప్పుడు తెచ్చారని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. ఆగస్టు 15వ తేదీన మహిళలకు ఉచిత బస్‌ను ప్రారంభించే కార్యక్రమంలో మంత్రులు అందరు పాల్గొనాలని సీఎం స్పష్టం చేశారు. బార్ పాలసీకి కేబినెట్ ఆమోదం తెలిపింది. కల్లు గీత కార్మికుల కోసం కేటాయించిన షాప్‌లలో బినామీలు వస్తే సహించనని హెచ్చరించారు. మహిళలకు ఉచిత ప్రయాణం ప్రారంభించక ముందే ఆటో డ్రైవర్లను పిలిపించి మాట్లాడాలని మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. మంచి సూచన అని కితాబిచ్చిన సీఎం వెంటనే ఆటో డ్రైవర్లను పిలిపించి సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

మిగతా 2లో



# మరో హామీ నిలబెట్టుకున్న మంత్రి నారా లోకేశ్

కర్నూలు గూడెంకొట్టాల వాసులకు శాశ్వత ఇళ్ల పట్టాలు
నాలుగు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న 150 నిరుపేద కుటుంబాలు
యువగళం పాదయాత్రలో మంత్రి నారా లోకేశ్ ఇచ్చిన హామీ
మాట నిలబెట్టుకుంటూ కూటమి ప్రభుత్వం చర్యలు
మంత్రి టీజీ భరత్ చేతుల మీదుగా పట్టాల పంపిణీ

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
నాలుగు దశాబ్దాలుగా సొంత గూడు కోసం ఎదురుచూస్తున్న నిరుపేద కుటుంబాల నిరీక్షణకు ఎట్టకేలకు తెరపడింది. కర్నూలు గూడెంకొట్టాల ప్రాంతంలోని 150 నిరుపేద కుటుంబాలకు శాశ్వత ఇళ్ల పట్టాలు అందడంతో వారి సొంతింటి కల సాకారమైంది. మంత్రి నారా లోకేశ్ తన 'యువగళం' పాదయాత్రలో ఇచ్చిన హామీని నెరవేర్చడంలో భాగంగా ఈ కార్యక్రమం జరిగింది.కర్నూలు నగరంలోని అశోక్‌నగర్ పరిధిలో ఉన్న నగరపాలక సంస్థకు చెందిన పంప్‌హౌస్ ప్రాంతంలో దాదాపు 150 కుటుంబాలు గత 40 ఏళ్లుగా పూరిగుడిసెల్లో నివసిస్తున్నాయి. తమకు శాశ్వత నివాస హక్కు కల్పించాలని వారు ఎన్నో ఏళ్లుగా ప్రజాప్రతినిధులను వేడుకున్నప్పటికీ ఫలితం లేకుండా పోయింది.

ఈ క్రమంలో, యువగళం పాదయాత్రలో భాగంగా నారా లోకేశ్ కర్నూలు వచ్చినప్పుడు, అప్పటి టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి టీజీ భరత్ ఆధ్వర్యంలో ఈ గూడెంకొట్టాల వాసులు ఆయనను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు.వారి సమస్యను సావధానంగా విన్న లోకేశ్, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వారికి శాశ్వత పట్టాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఆ ఇచ్చిన మాటకు కట్టుబడి, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చర్యలు చేపట్టారు. దీని ఫలితంగా, 2025 జనవరిలో జీవో నెం.30ను జారీ చేసి, కోట్ల రూపాయల విలువైన ఎకరా ప్రభుత్వ స్థలాన్ని ఈ పేదలకు కేటాయించారు.బుధవారం జరిగిన కార్యక్రమంలో, రాష్ట్ర మంత్రి టీజీ భరత్ స్వయంగా లబ్ధిదారులకు శాశ్వత ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. దీంతో నాలుగు దశాబ్దాల వారి ఎదురుచూపులు ఫలించాయని, ఇచ్చిన మాట ప్రకారం తమకు న్యాయం జరిగిందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. పాదయాత్రలో ఇచ్చిన ఒక హామీని అమలు చేయడం ద్వారా ప్రభుత్వం పేదల పక్షాన నిలిచిందని స్థానిక నాయకులు తెలిపారు.

# ఎమ్మెల్సీకు కనీస భద్రత కల్పించలేరా?

పులివెందులలో పట్టపగలే ప్రజాస్వామ్యం ఖూనీ
ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం
శాసన మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ

2



# లిక్కర్ కేసు గురించి ఎవరూ మాట్లాడొద్దు: మంత్రులకు చంద్రబాబు హెచ్చరిక

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
ఏపీ మంత్రులకు ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక హెచ్చరిక జారీ చేశారు. లిక్కర్ కేసుపై కానీ, ఈ కేసులో జరుగుతున్న అరెస్టులపై కానీ మంత్రులు ఎవరూ మాట్లాడవద్దని హెచ్చరించారు. ఈ కేసులో సిట్ విచారణ జరుపుతోందని... దీనిపై ఎవరూ మాట్లాడవద్దని చెప్పారు. ఇదే సమయంలో కూటమి ఎమ్మెల్యేలకు చంద్రబాబు కీలక సూచన చేశారు. ఎమ్మెల్యేలకు ఈ ఏడాది హాలిడే టైమ్ అయిపోయిందని... ఇకపై అందరూ యాక్టివ్ అయి ప్రజల్లోకి వెళ్లాలని చెప్పారు.

మిగతా 2లో



# నూతన బార్ పాలసీకి ఏపీ మంత్రివర్గం ఆమోదం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
రాష్ట్రంలో నూతన బార్ పాలసీకి మంత్రివర్గం ఆమోదం తెలిపిందని ఏపీ సమాచార, ప్రసార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మీడియాకు పార్థసారథి వెల్లడించారు. పర్యాటక రంగంలో పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నామని.. అరకు, భవానీ ఐలాండ్స్‌లో మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి చెప్పారు. రూ.900 కోట్ల ఏపీ బీడీసీఎల్ రుణాలకు ప్రభుత్వ హామీకి మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. వైష్ణవి ఇన్‌ఫ్రా కంపెనీకి 25 ఎకరాల టిటిడి భూమిని ఇచ్చేందుకు క్యాబినెట్ అనుమతి ఇచ్చినట్లు వెల్లడించారు. బీసీ వర్గాల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని చెప్పారు. మత్స్యకారులు, నాయీ బ్రాహ్మణులకు గౌరవ వేతనం పెంచామన్నారు. 40వేల హెయిర్ కటింగ్ షాపులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు తెలిపారు.



2

# ప్రయాణికుల భద్రతకు పెద్దపీట... 11,535 రైలు బోగీల్లో సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు



# అదానీ కారణంగానే ప్రధాని మౌనం

న్యూఢిల్లీ : అదానీ కారణంగానే ప్రధాని మోడీ మోనం వహిస్తున్నారని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బుధవారం మండిపడ్డారు. అదానీపై అమెరికాలో దర్యాప్తు కారణంగానే ట్రంప్ నుండి ”పదేపదే బెదిరింపులు” వస్తున్నప్పటికీ ప్రధానిమోడీ ప్రతిఘటించలేకపోతున్నారని, ఆయన చేతులు కట్టేసి ఉన్నాయని అన్నారు. రష్యా నుండి చమురు కొనుగోలు చేస్తున్నందున వచ్చే 24 గంటల్లో భారత్‌పై గణనీయంగా టారిఫ్‌లు విధిస్తామని ట్రంప్ బెదిరించిన సంగతి తెలిసిందే. అలాగే భారత్ తగిన వాణిజ్య భాగస్వామి కాదని అన్నారు. ట్రంప్ ప్రకటన వెలువడిన మరుసటి రోజు రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు.

మిగతా 2లో

## 65 లక్షల మంది ఓటర్ల వివరాలను వెల్లడించాలి : ఇసిని ఆదేశించిన సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ : బీహార్ ముసాయిదా ఓటర్ల జాబితా నుండి తొలగించబడిన 65లక్షల మంది ఓటర్ల వివరాలను ఆగస్ట్ 9లోపు సమర్పించాలని సుప్రీంకోర్టు భారత ఎన్నికల సంఘం (ఇసి)ని ఆదేశించింది. ఈ పిటిషన్‌ను బుధవారం ఉదయం జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్వల్ భుయాన్, జస్టిస్ ఎన్.కె.సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఎదుట అసోసియేట్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఎడిఆర్) తరపున న్యాయవాది ప్రశాంత్ భూషన్ ప్రస్తావించారు. ఓటర్ల తొలగింపుపై ఇసిఐ ప్రతి స్పందన తెలపాలని ధర్మాసనం ఆదేశించింది. ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను ఆగస్ట్ 12కి వాయిదా వేసింది.

# సంపాదకీయం

## కాళేశ్వరం కుస్తీ.. ఎవరికి లాభం?



తెలంగాణ రాజకీయాలను కుదిపేస్తున్న కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారం.. ఎవరికి మేలు చేస్తుంది? ఎవరికి మైనస్ అవుతుంది?. ఇదీ.. ఇప్పుడు రాష్ట్రంలో జరుగుతున్న చర్చ. అవినీతిని ఎవరూ సహించరు. పైగా నిజంగానే ప్రజాధనం వృధా అయితే.. ఎవరు మాత్రం చర్యలు తీసుకోకుండా ఉండమని చెబుతారు? నో.. ఈ కోణంలో ఆలోచన చేస్తే.. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న ప్రకారం..చర్యలు తీసుకోవాల్సిందే. కానీ, ఇక్కడే తటపటాయింపు చోటు చేసుకుంది. ఏ కార్యక్రమం చేపట్టినా.. కొంత నిధులు వృధా అవుతాయి. వాటికి కారణాలు కూడా ఉంటాయి. అంతే తప్ప.. ప్రధాన ప్రాజెక్టే అవినీతి అంటే.. మాత్రం ప్రభుత్వానికి ఇబ్బంది.

వాస్తవానికి ఇదే ఇప్పుడు ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌కు కలిసి వస్తున్న అంశం. తమను ఉద్దేశ పూర్వకంగానే వేధిస్తున్నారని.. కేసీఆర్‌పై కక్షసాధింపు కోసమే ఇలా చేస్తున్నారన్న వాదన బలంగా ప్రజల్లోకి వెళ్లే ప్రయత్నం చేస్తున్నా రు. నిజానికి తెలంగాణ సాధన తర్వాత.. కట్టిన అతిపెద్ద ఏకైక ప్రాజెక్టు కాళేశ్వరం. దీని నుంచి 2 లక్షల ఎకరాలకు పైగానే సాగు భూమికి నీరు అందుతుంది. అలానే 132 గ్రామాలకు తాగునీరు కూడా అందుతుంది. దీనిని ఎవరూ వ్యతిరేకించడం లేదు. ప్రభుత్వం కూడా.. దీనిపై ఆచితూచి వ్యవహరిస్తోంది. అసలు ప్రాజెక్టే తప్పని ప్రభుత్వం కూడా చెప్పడం లేదు. కానీ, అవినీతి జరిగిందని అంటున్నారు. ఈ అవినీతిని నిరూపించి.. కేసీఆర్ పై చర్యలు తీసుకునే విషయంలో అధికార పార్టీలోనే విబేదాలు పొడచూపు తుండడం ఇప్పుడు చర్చకు దారితీస్తోంది. కాటగారికల్‌గా.. కేసీఆర్ తప్పులు ఎత్తి చూపించినా.. ఆయనపై చర్యలు తీసుకునే విషయంలో కేసీఆర్ ఉన్న ఇమేజ్.. ప్రజల్లో నెలకొన్న సెంటిమెంటు వంటివి అడ్డువస్తున్నాయన్నది కీలక నాయకులు చెబుతున్న మాట.ఒకవేళ.. ప్రభుత్వమే.. కనుక కాళేశ్వరం ప్రాజెక్టు కమిషన్ రిపోర్టును అడ్డు పెట్టుకుని కేసీఆర్‌ను అరెస్టు చేయదలిస్తే.. దీనిని ఆయన మాత్రం ఎందుకు తేలికగా తీసుకుంటారు?. సీరియస్‌గానే వ్యవహరిస్తారు. ఈ క్రమంలోనే బిగ్ ప్లాన్ దిశగా కేసీఆర్ అడుగులు వేస్తున్నారు.

ప్రజల మధ్య ఉండేందుకు ఆయన ప్రణాళికలు చేస్తున్నారు. తద్వారా తన అరెస్టే అనివార్యమైతే.. అది ఇంట్లో కాదు.. ప్రజల మధ్యే జరగాలన్నది ఆయన వ్యూహం. తద్వారా.. తెలంగాణ సాధకుడినే అరెస్టు చేశారన్న సెంటిమెంటును ప్రజల్లోకి బలంగా తీసుకువె ళ్లాలని ప్రయత్నిస్తున్నారు. సో.. ఈ నేపథ్యంలో కాళేశ్వరం కుస్తీ వ్యవహారం.. కాంగ్రెస్ కంటే కూడా.. బీఆర్ఎస్‌కు లాభించేలా చేసుకునే ప్రతిపాదన అయితే.. తెరమీదికి వస్తోంది. మరి ఏం జరుగు తుందో చూడాలి.

# రేషన్..రేషనే..

మొదటిపేజీ తరువాయి

అదే తీరు కూటమి ఎమ్మెల్యే లు ఓ మంత్రి ముడుపుల మాయలో పడి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయాన్ని కూడా మరిచి పిడీఎస్ డాన్ కే దాసోహం అంటున్నారనే ఆరోపణలు లేకపోలేదు. ముఖ్యంగా ఏలూరు జిల్లా, చింతలపూడి నియోజ కవర్గం పరిధిలో లింగపాలెం కేంద్రంగా పాగా వేసిన పిడిఎస్ డాన్ రామచంద్రుడి ప్రధాన దళారీ దయలేని దత్తు తరలిస్తున్న అక్రమ రేషన్ బియ్యం రవాణాపై ఎన్ని కథనాలు వెలువడిన కూడా అడ్డుకట్టవేయడానికి చర్యలు మాత్రం శూన్యమనే చెప్పాలి.నియోజకవర్గంలో రేషన్ బియ్యం అక్రమ రవాణా చాప కింద నీరులా విస్తరించిందనే ఆరోపణలు ఉన్నాయి.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వందల కోట్ల వ్యయంతో ఎన్నో ఆశయాలతో పంపిణీ చేస్తున్న ఈ బియ్యం అక్రమార్క దళారులు, రేషన్ బియ్యం డాన్ రామచంద్రుడు,ప్రధాన దళారీ దయలేని దత్తు జేబులు నింపుతున్నాయనేది అక్షర సత్యం.పేద వారికి చెందవలిసిన రేషన్ బియ్యం కేంద్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ 5 కిలోలు చొప్పున అందిస్తుంది, పేద ప్రజల ఆకలి తీర్చాలనే ఉద్దేశ్యంతో తెల్ల రేషన్ కార్డుల దారులకు ప్రతి నెల బియ్యం, పంచదార, ఇతర నిత్యావసరాలు అందిస్తుంది. అంతా బాగానే ఉన్న ఈ రేషన్ బియ్యం వెనుక ఓ భారీ మాఫియా విస్తరించింది.ఈ రేషన్ బియ్యం కడు పేదరికంలో ఉన్నవారు మాత్రమే తింటున్నారు, కొంచెం ఆర్థిక స్థోమత ఉన్నవారు మధ్యతరగతి వారు ఎక్కడ సరఫరా చేస్తున్నారో అక్కడే అమ్మకాలు చేస్తున్నారు.

ఇక అక్కడ నుండి ఈ బియ్యం అక్రమ రవాణా మొదలవుతుంది, దీనికి అడ్డుకట్ట వెయ్యాల్సిన వీఆర్వోలు, సి.యస్.డి.టి తాసీల్దార్లు తగిన చర్యలు తీసుకోవడం లేదన్నా ఆరోపణలు ఉన్నాయి.ఈ రేషన్ బియ్యం డాన్ గా పేరొందిన రామచంద్రుడిపై ఇప్పుడు వరకు ఎన్ని కేసులు ఉన్నాయి? ఎంతమంది విలేకరులను బెదిరించాడు, ఎదురు వెళ్తే అంతే సంగతులు అనే విధంగా,టచ్ చేయాలంటే టార్చర్ చూపించే తీరుగా ఇతగాడి లీలలు ఉంటాయంటున్నారు బాధిత సబ్యులు.ఆవు చేలో మేస్తే దూడ గట్టు మీద మేస్తదా అనే చందంగా *ప్రధాన దళారీ దయలేని దత్తు తీరు ఉందనే ప్రచారం జరుగుతోంది. అందుకేనేమో ప్రభుత్వ అధికారులు సైతం మిన్నకుండిపోతారనే వాదన కూడా ఉంది.సేకరించిన రేషన్ బియ్యం ఒక పక్క ప్రణాళిక ఒక డంపు చేసి వాటిని చిన్న వాహనాలు బడా దోస్తు,టాటా ఇంట్రాల ద్వారా పెద్ద వాహనాలలోకి తరలించి అక్కడ నుండి జాతీయ రహదారి మీదుగా కాకినాడ పోర్టుకు తరలిస్తారు, ఈ క్రమంలో ఎప్పుడు కూడా చిన్న వాహనాలలో దొరికేది క్వింటాలే. తరలిపోయేది మాత్రం టన్నుల్లో...తరలిపోయిన సరుకు ఇటీవల కాలంలో కాకినాడ పోర్టులో కంటైనర్లో విదేశాలకు తరలిస్తుండగా ఉప ముఖ్యమంత్రి సీజ్ ది షిప్ అన్నారు.

ఆలా అన్నారే తప్ప అవి ఆచరణలో కి వచ్చిన దాఖలాలు ఏ మాత్రం కనిపించడం లేదన్న అపవాదు ఉపము ఖ్యమంత్రి మూట గట్టుకుంటున్నారు. అలా అనడం ఆ ఆదేశాలతో బియ్యం అక్రమ రవాణా రాష్ట్రం అంతా తేట తెల్లమయినది, వేల కోట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సొమ్ము,టన్నుల కొద్ది రేషన్ బియ్యం రూపంలో పక్కదారి పడుతుందనేది వాస్తవంగా నిలుస్తోంది

## సింగపూర్ మంత్రులను సైతం వైఎస్సార్సీపీ బెదిరించింది

మొదటిపేజీ తరువాయి

జిల్లాల పేర్లు మార్పు, విలీన ప్రక్రియ: అలానే రాష్ట్రంలో కొన్ని జిల్లాల పేర్లు మార్పు, పలు నియోజకవర్గాలు పక్క జిల్లాల్లో విలీన ప్రక్రియ ప్రతిపాదనలు నెల రోజుల్లో పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. గత ప్రభుత్వం సృష్టించిన గందరగోళ పరిస్థితికి త్వరితగతిన తెరదించాలని స్పష్టం చేశారు. దీనిపై ఇటీవలే మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటైనందున పని వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలకు ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తున్నా వైఎస్సార్సీపీ నేతలు మన మీద పనిగట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారని వీటిపై మంత్రులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అందరు తమ సబ్జెక్టులు మీద బాగా స్టడీ చేస్తూ వెంటనే తిప్పికొట్టాలని సీఎం చంద్రబాబు మంత్రులకు స్పష్టం చేశారు.

చేనేతలకు ఓ ప్రకటన ఉంటుంది: నేతన్న కుటుంబాలకు మరింత లబ్ధి చేకూర్చాల్సిన అవసరం ఉందని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. జాతీయ చేనేత దినోత్సవమైన రేపు వారికి అదనపు లబ్ధి చేకూరేలా ఓ ప్రకటన ఉంటుందని అన్నారు. నేతలు ఫోటోలు దిగేటప్పుడు అప్రమత్తంగా ఉండాలన్న చంద్రబాబు ఎవరు పడితే వాళ్లొచ్చి ఫోటోలు అడిగే వారిపట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ కాని వారిని తన వద్దకు అసలు రానివ్వనని మంత్రి ఫరూఖ్ చెప్పారు. మద్యం కుంభకోణం నిందితుడు వెంకటేష్ నాయుడిది నంద్యాలే అయినా, వైఎస్సార్సీపీ మనిషని తెలిసి దూరంగా పెట్టినట్లు వెల్లడించారు. తానూ అదే జాగ్రత్తలు పాటిస్తున్నట్లు బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు.

అసెంబ్లీ సమావేశాలపై చర్చ: ఇంకా ఈ భేటీలో అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై చర్చించారు. ఈ నెలలో ఉన్న సెలవు దినాలు, పని దినాల వివరాలను శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. ఈ నెలాఖరులో 5 పని దినాల్లో అసెంబ్లీ సమావేశాల నిర్వహణకు అనుకూల వాతావరణం ఉందని లేకుంటే సెప్టెంబర్ మొదటి వారం సమావేశాలకు అనుకూలమని మంత్రివర్గం అభిప్రాయపడింది. అలానే మహిళలను అసభ్యంగా తిట్టే వాళ్ల చర్యలను గట్టిగా తిప్పి కొట్టాలని సీఎం చంద్రబాబు మంత్రులకు తేల్చి చెప్పారు. 8 ప్రధాన వ్యాధుల వల్ల 80 శాతం వైద్య ఆరోగ్య శాఖలో వ్యయం అవుతోందని సీఎం అన్నారు. బిల్ గేట్ ఫౌండేషన్‌తో కుప్పంలో చేస్తున్న ప్రాజెక్ట్ వివరాలు సీఎం వెల్లడించారు.

### లిక్కర్ కేసు గురించి ఎవరూ మాట్లాడొద్దు

మొదటిపేజీ తరువాయి

క్షేత్ర స్థాయిలోకి వెళ్లి ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి వెళ్లేలా పనిచేయాలని సూచించారు. మరోవైపు గత ప్రభుత్వ హయాంలో అమలు చేసిన మద్యం విధానం వల్ల రాష్ట్రానికి రూ. 3,200 కోట్ల నష్టం వాటిల్లిందని సిట్ తెలిపింది. ఈ కేసులో 12 మందిని అరెస్ట్ చేశామని... మరో 12 మందిపై నాన్ బెయిలబుల్ వారెంట్లు ఉన్నాయని వెల్లడించింది.

## 11,535 రైలు బోగీల్లో సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు

ప్రయాణికుల భద్రత కోసం రైల్వే శాఖ కీలక చర్యలు

దేశవ్యాప్తంగా 74,000 కోచ్‌లలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రణాళిక

ఇప్పటికే 11,535 కోచ్‌లలో కెమెరాలను అమర్చినట్లు వెల్లడి

ప్రతి కోచ్‌లో 4, ఇంజిన్‌లో 6 కెమెరాల చొప్పున బిగింపు

ప్రయాణికుల ప్రైవసీకి ఎలాంటి భంగం ఉండదని మంత్రి హామీ

రానున్న ఐదేళ్లలో 17,000 నాన్-ఏసీ కోచ్‌ల అదనపు చేర్పు

న్యూఢిల్లీ:భారతీయ రైల్వేలో ప్రయాణికుల భద్రతను మరింత పటిష్టం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం భారీ ప్రణాళికను అమలు చేస్తోంది. దేశవ్యాప్తంగా సుమారు 74,000 రైల్వే కోచ్‌లతో పాటు 15,000 లోకోమోటివ్‌లలో (ఇంజిన్లు) సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్లు రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ నేడు పార్లమెంటుకు తెలిపారు. లోక్‌సభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం ఇస్తూ ఆయన ఈ వివరాలను వెల్లడించారు. ఇప్పటికే వివిధ రైల్వే జోన్ల పరిధిలో 11,535 కోచ్‌లలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు పూర్తయిందని మంత్రి వివరించారు. భవిష్యత్తులో ప్రతి కోచ్‌లోని రెండు ప్రవేశ మార్గాల వద్ద రెండేసి చొప్పున మొత్తం నాలుగు కెమెరాలను బిగించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా, ప్రతి రైలు ఇంజిన్‌లో ఆరు కెమెరాలను అమర్చనున్నారు. ఇంజిన్‌కు ముందు, వెనుక, ఇరువైపులా ఒక్కో కెమెరాతో పాటు రెండు క్యాబిన్‌లలో ఒక్కో కెమెరా ఉంటుందని పేర్కొన్నారు. వీటితో పాటు రెండు డెస్క్-మౌంటెడ్ మైక్రోఫోన్‌లు కూడా ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. ఈ కెమెరాలన్నీ ఉన్నతమైన నాణ్యతా ప్రమాణాలతో ఉంటాయని మంత్రి హామీ ఇచ్చారు. ఎస్‌టీక్యూసీ సర్టిఫికేషన్‌తో పాటు ఆర్‌డీఎస్‌ఓ నిర్దేశాలకు అనుగుణంగా వీటిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గంటకు 100 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తున్న రైళ్లలో కూడా ఈ కెమెరాలు స్పష్టమైన ఫుటేజ్‌ను అందిస్తాయని ఆయన చెప్పారు. కోచ్‌లలోని డోర్ల వద్ద ఉండే ఉమ్మడి ప్రదేశాల్లో మాత్రమే కెమెరాలను అమర్చడం వల్ల ప్రయాణికుల వ్యక్తిగత గోప్యతకు ఎలాంటి భంగం వాటిల్లదని మంత్రి భరోసా ఇచ్చారు. రైళ్లలో అసాంఘిక కార్యకలాపాలు, విధ్వంసం, దొంగతనాలను అరికట్టడమే ఈ చర్యల ప్రధాన ఉద్దేశమని అశ్విని వైష్ణవ్ అన్నారు. నేరాల దర్యాప్తులో కూడా ఈ ఫుటేజ్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. సాంకేతికతను ఎప్పటికప్పుడు మెరుగుపరుస్తున్నామని, భవిష్యత్తులో రియల్ టైమ్ మానిటరింగ్, ఏఐ (కృత్రిమ మేధ) ఆధారిత వ్యవస్థలను కూడా పరిశీలిస్తున్నామని చెప్పారు. మరో ప్రశ్నకు సమాధానంగా, తక్కువ, మధ్యతరగతి ఆదాయ వర్గాల ప్రయాణికుల అవసరాలను తీర్చేందుకు రానున్న ఐదేళ్లలో 17,000 నాన్-ఏసీ (జనరల్/స్లీపర్) కోచ్‌లను అందుబాటులోకి తేనున్నట్లు మంత్రి ప్రకటించారు. గత ఆర్థిక సంవత్సరంలోనే (2024-25) సుదూర ప్రాంతాలకు వెళ్లే రైళ్లలో 1,250 జనరల్ కోచ్‌లను అదనంగా చేర్చినట్లు ఆయన గుర్తుచేశారు.

## అదానీ కారణంగానే ప్రధాని మౌనం

మొదటిపేజీ తరువాయి

"భారతీయులారా దయచేసి అర్థం చేసుకోండి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పదేపదే బెదిరిస్తున్నప్పటికీ ప్రధాని మోడీ మోనం వహించడానికి కారణం అదానీపై అమెరికా దర్యాప్తు. మోడీ, ఎఎ(అదానీ, అంబానీ) మరియు రష్యా చము రు ఒప్పందాల మధ్య ఆర్థిక సంబంధాలను బహిర్గతం చేస్తే ముప్పు. మోడీ చేతులు బంధించబడ్డాయి" అని రాహుల్ గాంధీ ఎక్స్‌లో పేర్కొన్నారు.


## రాహుల్‌గాంధీకి బెయిల్ మంజూరు చేసిన జార్ఖండ్ కోర్టు

రాంచీ : కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్‌గాంధీకి జార్ఖండ్‌లోని ఎంపి-ఎమ్మెల్యే కోర్టు బుధవారం బెయిల్ మంజూరు చేసింది. జార్ఖండ్ హైకోర్టు ఆదేశాల మేరకు రాహుల్ గాంధీ నేడు కోర్టు ఎదుట హాజరయ్యారని ఆయన తరపు న్యాయవాది తెలిపారు. బెయిల్ మంజూరైందని, ఇప్పుడు ఈ ప్రక్రియయను ముందుకు తీసుకువెళ్తామని అన్నారు. జూన్ 26న చైబాసాలోని ప్రత్యేక కోర్టు ఎదుట హాజరుకావాలని గతంలో ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ రాహుల్ గాంధీ జూన్2న జార్ఖండ్ హైకోర్టును ఆశ్రయించారు.

ఆగస్ట్ 6న హాజరుకావడానికి అనుమతి ఇవ్వాలన్న అభ్యర్థనను జార్ఖండ్ హైకోర్టు అంగీకరించింది. 2018లో చైబాసాలో జరిగిన ర్యాలీలో కేంద్రహోంమంత్రి అమిత్‌షాపై పరువునష్టం కలిగించే వ్యాఖ్యలు చేశారంటూ ప్రతాప్ కుమార్ అనే వ్యక్తి రాహుల్ గాంధీపై పరువునష్టం కేసు దాఖలు చేశారు. ఆయనపై కేసు నమోదైన సంగతి తెలిసిందే. రాహుల్‌గాంధీ మంగళవారం జార్ఖండ్‌కు చేరుకున్నారు. రాంచీ నుండి హెలికాప్టర్‌లో చైబాసా చేరుకున్నట్లు అధికారులు తెలిపారు. ప్రముఖ గిరిజన నేత, జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబు సోరెన్ అంత్యక్రియలకు హాజరయ్యారు.

## ఎమ్మెల్సీకు కనీస భద్రత కల్పించలేరా?

ప్రజాభూమిప్రతినిధి,విశాఖ:



ఒక శాసనమండలి సభ్యుడికి పోలీసులు కనీస భద్రత కల్పించలేరా..? అంటూ శాసన మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ఫైర్ అయ్యారు. పులివెందులలో కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని పట్టపగలే ఖూనీ చేస్తోందని ఆయన ధ్వజమెత్తారు. వైయస్‌ఆర్‌సీపీ ఎమ్మెల్సీ, బీసీ నేత రమేష్ యాదవ్, వేల్పుల రాములపై టీడీపీ గూండాల దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రకటనలో బొత్స సత్యనారాయణ ఏమన్నారంటే..`పులివెందుల్లో వైయస్‌ఆర్‌సీపీ నేతలపై టీడీపీ గూండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. నల్లగొండువారిపల్లెలో ప్రభుత్వ అండతో టీడీపీ గూండాలు రెచ్చిపోయి బీసీ వర్గానికి చెందిన ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌పై కూడా దాడికి దిగడం దారుణం. ఒక శాసనమండలి సభ్యుడికి పోలీసులు కనీస భద్రత కల్పించలేరా..?. పచ్చ మూకల దాడిలో వైయస్‌ఆర్‌సీపీ నేత వేల్పుల రాముతో పాటు పలువురు తీవ్రంగా గాయపడ్డారు. వాహనాలను ధ్వంసం చేసి, పెట్రోల్ పోసి నిప్పంటిస్తామంటూ అరాచకం సృష్టించారు. టీడీపీ గూండాల దాడులకు పోలీసులు మద్దతిస్తున్నారా..?ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నామా.? నియంత పాలనలో ఉన్నామా.? సీఎం చంద్రబాబు ఈ ఘటనకు బాధ్యత వహించాలి. పులివెందుల్లో శాంతిభద్రతలను కాపాడేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ తక్షణం చర్యలు తీసుకోవాలి` అని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ డిమాండ్ చేశారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణ, సమాజ అభివృద్ధికి పత్రికల కృషి అమోఘం




ప్రజాభూమి విశాఖ పరిధినిధి

సమాజ అభివృద్ధికి, ప్రజాస్వామ్య పరిరక్షణకు పత్రికలు పోషించే పాత్ర ఎంతో ప్రశంసనీయమని శ్రీ సరస్వతి విద్యా విహార్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల చైర్మన్ కే సంజీవి అన్నారు. జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ విశాఖ శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కేఎం కీర్తన్, జే వి కే అప్పలరాజుల ఆధ్వర్యంలో చిన్న దినపత్రికల సంపాదకులకు ఘన సత్కారం జరిగింది. వి జె ఎఫ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన కార్యక్రమంలో పత్రిక సంపాదకులను శాలువాలు కప్పి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా కే సంజీవి మాట్లాడుతూ ప్రజల విశ్వసనీయతను పొందేందుకు పత్రికలు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. చిన్న పత్రికలను కూడా ఓ పరిశ్రమగా చూడాలని అభిప్రాయపడ్డారు. పత్రికా సంపాదకులు అందిస్తున్న సేవలను ప్రశంసించారు. ప్రభుత్వాలు చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయడంలో చిన్న పత్రికలు ఎప్పుడూ ముందుంటున్నాయని అభినందించారు. చిన్న పత్రికల నిర్వహణ నేడు ఎంతో కష్టంగా ఉందన్నారు. చిన్న పత్రికలకు ప్రభుత్వం ప్రకటనలు ఇచ్చి వాటిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇందుకోసం రాబోయే రోజుల్లో చిన్న పత్రికల ఎడిటర్లతో కలిసి తమ యూనియన్ కార్యాచరణ ప్రణాళిక రూపొందించనున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాప్ గౌరవ సలహాదారుడు గంటా చంద్రశేఖర్, వద్దాది ఉదయ్ కుమార్, పి.ఎ.ఆర్.పాత్రుడు, ఉప అధ్యక్షులుగొట్టివాడ దనేష్ ,సందీప్, జాప్ నేతలు కె పృధ్వీరాజ్, సాయి, రాపర్తి శ్రీనివాసరావు, ఎస్ ఎన్ నాయుడు, వెంకట్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## స్టాండింగ్ కమిటీ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకున్న జనసేన కార్పొరేటర్లు

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



విశాఖ జివిఎంసి స్టాండింగ్ కమిటీ ఎన్నికలలో జనసేన పార్టీ కార్పొరేటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మేయర్ పీలా శ్రీనివాస్ తో కలిసి జనసేన కార్పొరేటర్లు ఈ ఎన్నికలలో తమ ఓటును వినియోగించుకున్నారు. దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, 32 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజ్ తో సహా మిగతా జనసేన కార్పొరేటర్లు ఎన్నికలలో పాల్గొన్నారు. తమ ఓటును సద్వినియోగం చేసుకున్నారు. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు పోటీలో ఉన్న టిడిపి అభ్యర్థులకు ఓటు వేసి వారిని గెలిపించేందుకు జనసేన కార్పొరేటర్ లు ముందుకు వచ్చారు. ఈ స్టాండింగ్ కమిటీ ఎన్నికలలో కూటమి అభ్యర్థులు గెలుపు ఖాయమని జనసేన పార్టీ స్పష్టతను ఇచ్చింది. విశాఖ నగర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తుందని, స్టాండింగ్ కమిటీ ఎన్నికలలో కూడా కూటమి అభ్యర్థుల విజయం సాధిస్తే విశాఖ అభివృద్ధి మరింత మెరుగుపడుతుందని జనసేన కార్పొరేటర్లు భావిస్తున్నారు.

## కాపుల అభ్యున్నతికి నిధులు కేటాయించాలి

### ఈడబ్ల్యూఎస్ లో 5 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

### ప్రభుత్వానికి లేఖ రాసిన ఏపీ కాపు అభివృద్ధి సంక్షేమ సంఘం

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



ఆంధ్రప్రదేశ్లో 18 శాతంగా ఉన్న కాపుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం పదివేల కోట్లు కేటాయించి కాపుల అభివృద్ధి సంక్షేమానికి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ కాపు అభివృద్ధి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆరేటి ప్రకాష్ కోరారు. విశాఖ పౌర గ్రంథాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటులో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కాపులంతా ఐక్యంగా పని చేశారన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపుతో సామాజిక వర్గమంతా ఒక్కతాటిపైకి వచ్చి పని చేశారన్నారు. అలాంటి కాపులను అన్ని విధాలుగా ఆదుకోవాల్సిన బాధ్యత ఉందని సూచించారు. ఈడబ్ల్యూఎస్ లో 5 శాతం రిజర్వేషన్ ను పక్కాగా అమలు చేయాలని గతంలో చంద్రబాబు గారు పాస్ చేసిన యాక్ట్ 14/19 అమలు చేస్తూ జారీ చేసిన %+బా% 45/19 తక్షణమే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. పీ4 పథకంలో కాపుల సంక్షేమానికి పాటు పడాలన్నారు. జనగణన, కులగణనలో కాపుల వాస్తవ పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని సహాయ సహకారాలు అందించాలన్నారు. జనరల్ సెక్రటరీ బి.ఎన్.మూర్తి మాట్లాడుతూ శ్రీకృష్ణ దేవరాయలు జయంతి వర్ధంతులను రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలుగా చేపట్టాలన్నారు. కాపులు ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగేలా సహకారం అందించాలని విన్నవించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. కాపు నాయకులు కె.వి.వి.ఎస్.సత్యనారాయణ, గొల్లకోట సుబ్బారావు, బి.రామజోగి పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్ ను కలిసిన కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు...

ప్రజా భూమి ప్రతినిధి కొత్తపేట



కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, యువనేత బండారు సంజీవ్ తో కలిసి బుధవారం రాష్ట్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ ను ఉండవల్లి లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. బండారు సంజీవ్ మంత్రి లోకేష్ కు వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే బండారు మంత్రి నారా లోకేష్ కు ప్రసాద్ స్కీం లో వాడపల్లిని అభివృద్ధి చేయాలని విన్నవించారు. లొల్ల లాకుల అభివృద్ధికి సహకరించాలని కోరారు. కొత్తపేట నియోజకవర్గం అభివృద్ధిపై ఎమ్మెల్యే కొద్దిసేపు చర్చించారు. మంత్రి లోకేష్ ఆయా అంశాలపై సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## విద్యుత్ చార్జీలనుప్రభుత్వం తక్షణమే తగ్గించాలి

### కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ పఠాన్ మస్తాన్ బాష..!

ప్రజా భూమి, చంద్రగిరి:




తిరుపతి జిల్లా ,చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ డిసిసి వైస్ ప్రెసిడెంట్ పటాన్ మస్తాన్ భాషమీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే చొరవ తీసుకొని విద్యుత్తు చార్జీలు తగ్గించాలని చెప్పారు. విద్యుత్ బిల్లులో ప్రతినెల అధిక చార్జీలు వస్తున్నాయని అన్నారు. అధిక వసూళ్లు ఎందుకు చేస్తున్నారని సంబంధించిన శాఖవారినిఅడిగితే2023లో బొగ్గు కొన్నప్పుడు విద్యుత్ తక్కువకి ఇచ్చారు,ఇప్పుడు ఆ బొగ్గుకు రుసుము పెండింగ్ ఉందని,చార్జెస్ రూపంలో వసూలు చేస్తున్నారు అని చెప్పారు. ఈ చార్జెస్ గత సంవత్సరం 2024 నుండి 2026 వరకు వసూలు చేస్తామని,సంబంధిత శాఖ వారు తెలియజేశారని పేర్కొన్నారు. ఈ సమస్యని ప్రభుత్వం వారు తక్షణమే చొరవ తీసుకుని పరిష్కరించాలని పఠాన్ మస్తాన్ బాష కోరారు.

# శాంతి భద్రతల పరిరక్షణలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదు

### -వినాయక ఉత్సవాలపై ప్రత్యేక దృష్టిసారించండి
### -పురం పోలీసులకు నిర్దేశించిన డిఐజి షిమోషి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



శాంతి భద్రతల పరిరక్షణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారు ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని అనంతపురం రేంజ్ డిఐజి షిమోషి పేర్కొన్నారు. హిందూపురం డివిజన్ పరిధిలో ఇటీవల కాలంలో నేరాలు ఎక్కువవుతున్నాయన్న ఆరోపణల ఈ నేపథ్యంలో డిఐజి తో పాటు జిల్లా ఎస్పీలు ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తోంది. బుధవారం డిఐజి షిమోషి హిందూపురంలో పర్యటించారు. ఈ సందర్భంగా వన్ టౌన్ స్టేషన్ లో ఉన్న అతిథి గృహంలో డి.ఎస్.పి మహేష్ తో పాటు స్థానిక పోలీస్ అధికారులతో అంతర్గత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చిలమత్తూరు మండలం నల్ల బొమ్మనపల్లిలో జరిగిన గ్యాంగ్ రేప్ కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల హిందూపురం రూరల్ మండలం తూమకుంట పారిశ్రామిక వాడలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో జరిగిన భారీ దోపిడీ ఘటనపై డిఎస్పి మహేష్ తో పూర్తిస్థాయి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సంఘటన జరిగి పది రోజులు గడుస్తున్నప్పటికీ ఎందుకు నిందితులను పట్టుకోవడంలో జాప్యం జరుగుతుందంటూ పోలీసులపై అసహనం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. హిందూపురం డివిజన్ లో ఇటీవల కాలంలో నేరాల సంఖ్య పెరుగుతోందని, దానికి సంబంధించి కారణాలను అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. ఇదే విషయంలో నేరాలను అదుపు చేయడంలో, విధులలో నిర్లక్ష్యంగా వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని డిఎస్పి తో పాటు సిఐ లకు హెచ్చరించినట్లు సమాచారం. దీంతోపాటు ఆయా స్టేషన్ ల పరిధిలో ఇటీవల జరిగిన నేరాల పైన ఆరా తీసినట్లు అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే పోలీసులతో నిర్వహించిన సమావేశానికి సంబంధించి డిఐజి ఎటువంటి వివరాలను వెల్లడించ లేదు. డిఐజి సమావేశానికి సంబంధించి డిఎస్పి వివరాలు వెల్లడిస్తూ ముఖ్యంగా తూముకుంట పారిశ్రామిక వాడలో ఉన్న బ్యాంక్ చోరీ, తూముకుంట ప్రాంతంలో ఓ మైనర్ బాలికపై హత్యాచారం, హత్య చేసిన సంఘటనతో పాటు చిలమత్తూరు మండలం నల్ల బొమ్మనపల్లిలో అత్తా కోడలపై జరిగిన సామూహిక అత్యాచార కేసులకు సంబంధించి విషయాలను అడిగి తెలుసుకున్నట్లు వివరించారు. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న విషయాలపై సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. వినాయక ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించాలని, దానికి సంబంధించి ఎంతమంది పోలీసు బలగాలు కావాలని తదితర అంశాల గురించి డిఐజి దిశా నిర్దేశం చేసినట్లు వివరించారు. డివిజన్ వ్యాప్తంగా శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డి.ఎస్.పి తో పాటు సిఐలు పాల్గొన్నారు.

## వైకాపా నాయకులపై దాడులు హేయమైన చర్య :చోద్యం చూస్తున్న పోలీసులు

### తమ మౌనాన్ని చేతగానితనంగా తీసుకోవద్దు
### వైకాపా నాయకులతో కలిసి నిరసన ర్యాలీ... డిఎస్పి కి వినతి పత్రం

ప్రజాభూమి,పులివెందుల



వైకాపా ఎమ్మెల్సీ, వైకాపా నాయకుల పై దాడి హేయమైన చర్య అని, తాము మౌనంగా ఉన్నామని చేతకానితనంగా తీసుకోవద్దని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం నల్లగొండ వారి పల్లె గ్రామంలో ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ వైకాపా నాయకుడు రామలింగారెడ్డిల పై దాడికి నిరసనగా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రవీంద్రనాథరెడ్డి,రాచమల్లు ప్రసాదరెడ్డి, రామ సుబ్బారెడ్డి,సతీష్ కుమార్ రెడ్డి, రెడ్డెం వెంకట సుబ్బారెడ్డిలు వైకాపా నాయకులు, కార్యకర్తలతో కలిసి భాకరాపురంలోని జగన్ క్యాంపు కార్యాలయం వద్ద నుంచి పోలీస్ స్టేషన్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం పోలీస్ స్టేషన్కు చేరుకొని డిఎస్పి మురళి నాయక్ కు వైకాపా నాయకులు పై దాడి చేసిన వారిపై కఠినంగా శిక్షించాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దాడి జరిగి ఇంత సమయమైనా ఎందుకు స్టేట్మెంట్ రికార్డ్ చేయలేదని వారు డిఎస్పీ ని ప్రశ్నించారు అలాగే పోలీసులు ప్రమేయంతో దాడులు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. అనంతరం ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూమొన్న స్వతంత్ర అభ్యర్థి సురేష్ తో పాటు మరో నలుగురిపై దాడులు నిర్వహించారని, నిన్న ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ వేల్పుల వైకాపా నాయకు డు రామలింగారెడ్డి పై తెలుగుదేశం నాయకులు విచక్షణరహితంగా దాడులు చేశారన్నారు. ఇంత జరుగుతున్నా పోలీసులు ప్రేక్షకపాత వహిస్తున్నార తప్ప తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పై చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. నల్లగొండ వారి పల్లెలో మహిళలు తెలుగుదేశం కార్యకర్తలపై తిరగబడకపోతే రమేష్ యాదవ్, రామలింగారెడ్డి లను చంపేవారని ఆయన తెలిపారు. పథకం ప్రకారమేటిడిపి నేతలు రాళ్లు రాడ్లతో దాడి చేశారని మండిపడ్డారు. తమ మౌనాన్ని చేతగానితనంగా తీసుకోవద్దని ఎంపీ అవినాష్ రెడ్డి హెచ్చరించారు. సురేష్ రెడ్డి పై దాడి జరిపిన తెలుగుదేశం పార్టీ నాయకులే, మరల వైకాపా ఎమ్మెల్సీ నాయకులపై దాడి చేశారని, దాడి చేసిన వారిని కేసు నమోదు చేశారని, వారిని అదుపులోకి తీసుకోకపోవడంతో మరల దాడి చేశారన్నారు. ఇప్పటికైనా తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు కవ్వింపు చర్యలకు పాల్పడితే చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గండి కి వచ్చే వృద్దులకు , వికలాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు

### - గండి దేవస్థాన ఆలయ పాలక మండలి చైర్మన్ కావలి కృష్ణ

ప్రజాభూమి, చక్రాయపేట



రాయలసీమ జిల్లాలలోనే ప్రసిద్ధి చెందిన గండిక్షేత్రంలో వృద్ధులకు, వికలాంగులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు గండి దేవస్థాన ఆలయ పాలకమండలి చైర్మన్ కావలి కృష్ణతేజ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రావణమాస ఉత్సవాలలో భాగంగా ఆగష్టు 9 న మూడవ శ్రావణ మాస శనివారం కావడంతో వేలాది మంది భక్తులు గండి క్షేత్రానికి తరలివస్తారని తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు లేకుండా ఆర్కేవ్యాలీ ఎస్సై రంగరావు ఆధ్వర్యంలో పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. ట్రాఫిక్ సమస్యల దృష్ట్యా గండి క్షేత్రం సమీపంలోని వీరన్నగట్టుపల్లె క్రాస్ రోడ్డు వద్దనే పోలీసులు వాహనాలు నిలిపివేస్తారని తెలిపారు. వాహనాలను అక్కడే పార్కింగ్ చేసి గండిక్షేత్రం కు భక్తులు కాలినడకన చేరుకోవాలన్నారు. వృద్ధులు, వికలాంగులకు ఇబ్బందులు లేకుండా ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాల సహకారంతో వృద్ధులకు, వికలాంగులకు వీరన్నగట్టుపల్లె వద్ద నుంచి గండి దేవస్థానం వరకు కళాశాల, పాఠశాల ల బస్సులు ఏర్పాటు చేసినట్లు దేవస్థాన చైర్మన్ కావలి కృష్ణతేజ తెలిపారు. అలాగే గండిక్షేత్రం కు తరలి వచ్చే భక్తులకు శ్రీ వీరాంజనేయ స్వామి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేస్తామని తెలిపారు. వేలాది మంది భక్తులకు దేవస్థానం నిత్యాన్నదాన పథకం ద్వారా వేలాది మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ చేస్తామని గండి ఆలయ పాలకమండలి చైర్మన్ కావలి కృష్ణ తేజ తెలిపారు.

## ప్రశాంతంగా జడ్పిటిసి ఉప ఎన్నిక: ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి.

### కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్


ప్రజాభూమి,పులివెందుల



వైయస్సార్ కడప జిల్లాలో పులివెందుల, ఒంటిమి ట్ట జడ్పిటిసి స్థానాలకు ఈనెల 12న ఉప ఎన్నికలు జరగనున్నాయని, ఈ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టామని కర్నూల్ రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం పట్టణంలోని డిఎస్పి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రములోనే ఒంటిమిట్ట, పులివెం దుల జడ్పిటిసి ఎన్నికలను అటు వైకాపా, ఇటు టిడిపి పార్టీలు ప్రతిష్టాత్మంగా తీసుకున్నార ని? కానీ పులివెందుల జడ్పిటిసి ఎన్నికలలో భాగంగా ఇరు పార్టీల ఫిర్యాదు మేరకు చెక్ పోస్ట్ ఏర్పాటు చేశామని, పులివెందుల నియోజకవర్గంలోని , 51 మంది లైసెన్స్ గన్నులు ఉన్నాయని, కానీ కొంతమంది మాకు ఆ గనులను మాకు డిపాజిట్ చేయలేదని డీఐజీ స్పష్టం చేశారు. పులివెందుల లో ప్రతిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని కానీ కొంతమంది రాజకీయ పార్టీలు అధికారంలో ఒక విధంగా, అధికారం లేకుంటే పోలీసులపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు . పోలీసులు కేటాయించిన ప్రకారం గ గ్రామాలలో ప్రచారం నిర్వహించు కోవడం వలన అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. నల్లగొండ వారి పల్లె లో ప్రచారానికి అనుమతులు ఇవ్వకున్నా వైకాపా నాయకులు ఎమ్మెల్సీ పోవడం వలన ఘర్షణ వాతావరణం చోటు చేసుకుందని, విచారణ చేపట్టి ఘర్షణ పాల్పడిన వారిపై కేసులు నమోదు చేస్తామని ఆయన తెలిపారు. ఇప్పటికే ఘర్షణ పాల్పడే వారిని గుర్తించి బైండోవర్ కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్, పులివెందుల డిఎస్పి మురళి నాయక్, సిఐలు చాంద్ బాషా, రమణ, తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు

## కూటమి ప్రభుత్వంతోనే సామాజిక న్యాయం సాధ్యం - జిల్లా టిడిపి కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డి

ప్రజాభూమి, వేముల



ఆంధ్రప్రదేశ్ లో నిరుపేద లేని సమాజ స్థాపనే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని జిల్లా టిడిపి కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికల హామీ మేరకు చేనేతల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ఆగస్టు 7 నుంచి ఉచిత విద్యుత్ పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమలు చేయనున్నట్లు తెలిపారు. ఇది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశ్వసనీయతకు నిలువెత్తు నిదర్శనమన్నారు . ఇప్పటికే చేనేతల అభ్యున్నతికి పాటు పడుతున్న కూటమి ప్రభుత్వం, ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు పరచి నేతన్నలకు అండగా నిలవనుందని చెప్పారు. అంతేకాకుండా మగ్గాలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ ను అందించి వారి జీవితాలలో వెలుగులు నింపారని అన్నారు. 125 కోట్ల రూపాయలు వెచ్చించి ఉన్నత ఆశయంతో అమలు పరస్తున్న ఈ పథకం ద్వారా 50 వేల మగ్గాలు, 15 వేల మర మగ్గాల వారికి లబ్ధి చేకూరనుందని జిల్లా కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డి తెలిపారు.

## బాలికల ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన:గౌరీ శంకర్

ప్రజాభూమి, చంద్రగిరి:

చంద్రగిరి మండలంలోని శ్రీ పద్మావతి బాలికలు ఉన్నత పాఠశాలలను తిరుపతి జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ గౌరీ శంకర్ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగినది. ఈ సందర్భంగాఆయన ఏపీసి భవిత పాఠశాలను, పీఎం శ్రీ పాఠశాల సదుపాయాలను మరియు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ కిచెన్ గార్డెన్ అభివృద్ధి చేసుకోవాలని కోరారు, సెటిల్ బ్యాట్మెంట్ కాంక్రీట్ కోర్టు, హై జంప్, లాంగ్ జంప్ ,బిట్ ట్రాక్, వాలీబాల్ కోర్టు, టెన్నిస్ కోర్టు, త్రో బాల్ కోర్టు, ఆటలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు, మరియు పాఠశాలను బ్యూటిఫికేషన్గా చేయాలని కోరారు, అనంతరం విద్యార్థులకు అందించినటువంటి విద్యార్థి మిత్ర కిట్లకు సంబంధించి నాణ్యతను విద్యార్థులను అడిగి తెలుసుకోవడం జరిగినది .అదేవిధంగా పాఠశాలలో నిర్వహిస్తున్న డిజిటల్ తరగతులను పరిశీలించారు . అనంతరం పదవతరగతివిద్యార్థులతో మాట్లాడుతూ రాబోవు పబ్లిక్ పరీక్షలందు ఉత్తమ ఫలితాలుసాధించేవిధంగా ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి చదివి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ పర్యటనలో భాగంగా ఏపీసి వెంట జిల్లా సమగ్ర శిక్ష అధికారులు సుధాకర్ నాయుడు మరియు చంద్రశేఖర్ నాయుడు రావడం జరిగింది .ఈ కార్యక్రమంలో చంద్రగిరి మండల విద్యాశాఖ అధికారిని ఎస్. లలిత కుమారి మరియు ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు రమాదేవి మరియు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ జాతరకు సర్వం సిద్ధం





ప్రజాభూమి, వి.ఆర్.పురం.

విఆర్ పురం గ్రామంలో గురువారం నుంచి ఐదు రోజుల పాటు జరగాల్సిన ముత్యాలమ్మ జాతరకు గ్రామ పెద్దలు సర్వం సిద్ధం చూపిస్తున్నారు. ఈ జాతర కోసం గ్రామ పెద్దలు అందరూ ముత్యాలమ్మ గద్దె ఎదురుగా నున్న రామాలయం వద్ద ఒక సమావేశం నిర్వహించి, ఒక్కో మనిషికి, చిన్నా పెద్ద అందరికి ఒక్కొక్కరికి రెండు వందల రూపాయలు చప్పున జాతర నిర్వహణకు కట్టాలని నిర్ణయించి, యుద్ధ ప్రాతిపదికన డబ్బులు వసూలు చేయటానికి యువకులను ఏర్పాటు చేసి డబ్బులు వసూలు కార్యక్రమాన్ని చేపట్టారు. అదేవిధంగా జాతర మహోత్సవానికి పూజారులు, దేవతలు, సన్నాయి మేళాలు, మాదిగ డప్పులను మాట్లాడి సిద్ధం చేశారు. అలాగే ముత్యాలమ్మ గద్దె వద్ద శుభ్రం చేపించి, గ్రావెల్ పోసి, గద్దెకు రంగులు అద్దారు, అదేవిధంగా ఉరుచివర ఉన్న ఆర్చికి వెల్లలు వేసి, ఆర్చిపైన ఉన్న సీతరామ లక్ష్మణుల విగ్రహాలకు రంగులు అద్దారు. మొత్తం మీద ఐదు రోజుల పాటు జరగాల్సిన ముత్యాలమ్మ జాతరకు గ్రామస్తులు, పెద్దలు సర్వం సిద్ధం చేశారు.

## అన్నవరం పోలీస్ ల ఆధ్వర్యంలో యువత కు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహనా, కౌన్సిలింగ్



ప్రజా భూమి ప్రతినిధి అన్నవరం

కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల మేరకు పెద్దాపురం ఎస్ డి పి ఓ శ్రీ హరి రాజు, ప్రత్తిపాడు సీఐ సూరి అప్పారావు పర్యవేక్షణలో , అన్నవరం పోలీసు తమ పోలీస్ స్టేషన్ పరిధిలో కాలేజీలు స్కూల్స్ దగ్గర డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, సరైన రికార్డులు లేకుండా మోటార్ సైకిల్ మీద తిరుగుతున్న కుర్రాలను, ట్రిపుల్ రైడింగ్ చేస్తున్న కుర్రాళ్లను సుమారు 30 మోటర్ సైకిల్లను వాటి వాహనదారులను అదుపులో తీసుకొని అన్నవరం ఎస్ఐ వాహన ప్రమాదాలు,ఈగలు క్లబ్, ఈవ్ టీజింగ్ ర్యాగింగ్, డ్రగ్స్ మీద వారందరికీ కౌన్సిలింగ్ చేసి, మొదటి హెచ్చరిక వాళ్లకి వార్నింగ్ ఇచ్చి, వాహనాలన్నిటికీ మినిమం ఫైన్ వేసి వదిలేసారు.

## సైకిల్ సెల్ అనీమియా వ్యాధి నిర్మూలన పై కళాజాత

ప్రజాభూమి, వి.ఆర్.పురం.




చింతూరు ఐటీడీఏ పీవో ఆదేశానుసారం రేఖపల్లి ప్రభుత్వ వైద్యశాల పరిధిలో డాక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో వడ్డిగూడెం, విఆర్ పురం, రేఖపల్లి కె జి బి వి హాస్టల్, మినిగురుకాలం హాస్టల్ నందు సైకిల్ సెల్ అనీమియా వ్యాధి నిర్మూలన, వివిధ వైద్యులపై బుధవారం కళాజాత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కళాజాత ప్రోగ్రాంలో సికెల్ సెల్ అనిమియా, మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్య, ఫ్రైడే డ్రైడే పరిసరాల పరిశుభ్రత, దోమతేరాలు వాడకం గురించి వారు పాటలు రూపం లో నాటిక రూపాలలో ప్రజలకు మరియు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాజాత కళాకారులు, పి హెచ్ ఎన్ భద్రకాళి, హెచ్ వి సీత, శ్రీనివాస్ హెచ్ ఏ, మంగ ఎం ఎల్ హెచ్ పి, ఏ ఎన్ ఎం పార్వతి, ఆశలు మంజు, మౌని, అనిత, జ్యోతి, నూతన, రాధా, మంగ స్కూల్ టీచర్స్, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## పాశుపతాస్త్ర సంపాదనకు అర్జునుడి ఘోర తపస్సు

### అలరించిన అర్జునుడి శివ స్తోత్రాలు







ప్రజా భూమి,రామచంద్రాపురం

రామచంద్రాపురం మండలం లోని ఎన్ఆర్ కమ్మపల్లి లో నిర్వహిస్తున్న 59వ మహాభారత వార్షికోత్సవాల సందర్భంగా బుధవారం పాశుపతాత్ర సంపాదన కోసం అర్జునుడు చేపట్టిన ఘోర తపస్సు భక్తులను ఎంతగానో అలరించింది.తపస్సు సమయంలో అర్జున పాత్రధారి ఆలాపించిన శివ స్తోత్రాలు అందరిని ఆకట్టుకున్నాయి. పెద్దలు సూచించిన మేరకు ద్రౌపతి పంచ పాండవులలో ఒక్కొక్కరి దగ్గర ఒక సంవత్సరం ఉంటూ రావటం, ఎవరి దగ్గర అయితే ద్రౌపతి ఉంటుందో అందరి ఆయుధాలు ఆ ఇంటిలోనే ఉంచాలి.వారి అనుమతి లేనిదే ఆయుధాలను తీయకూడదు.అయితే ద్రౌపతి ధర్మరాజు ఇంటిలో ఉన్న సమయంలో ఒక బ్రాహ్మణుడి ఆవును పులి చంపడానికి రావడం,బ్రాహ్మణుడి అభ్యర్థన మేరకు అర్జునుడు ధర్మరాజు అనుమతి తీసుకోకుండా ఆయన ఇంటిలో నుంచి తన ఆయుధాన్ని తీసుకొని వచ్చి పులిని పారదోలాడు. దీనికి ప్రాయశ్చిత్తంగా తీర్థయాత్రలకు అర్జునుడు బయలుదేరాడు. పనిలో పనిగా ఆయుధ సంపాదనకు పూనుకున్నాడు ఇందులో భాగంగా ఇంద్రకీలాద్రి పర్వతంపై అర్జునుడు పాశుపతాస్త్రం కోసం తపస్సు చేయటం. ఆ సమయంలో శివుడు పార్వతీదేవితో చండాలు డి వేషం ధరించి ఇంద్రకీలాద్రి కి చేరటం అర్జునుడు తన బాణంతో ఓ వరాహాన్ని సంహరించటం అదే సమయంలో శివుడు కూడా అవరాహంపై బాణం వదలటం. మృతిచెందిన వరాహం తనదంటే తనదని అర్జునుడు కిరాతక రూపంలో ఉన్న శివుడు పొట్లాడటం శివుని చేతిలో అర్జునుడు మూర్ఛ నొందటం, అర్జునుడి వీపు పైన ఉన్న విజయానికి చిహ్నామైన వింజామరులను చూపమని కోరుతూ ఉండిన పార్వతీదేవికి శివుడు వింజామరలును చూపించటం వంటి సన్నివేశాలను నాటక పాత్రధారులు చక్కగా ప్రదర్శించి చూపారు.తపస్సు భాను చుట్టూ సంతానం లేని మహిళలు చన్నీటి స్నానమాచరించి తడి బట్టలతో వరపడ్డారు. తపసుకు జామకాయలు నిమ్మకాయలు అరటి పండ్లు వీపుది పండ్లు పూజలు నిర్వహించి ఉపయోగించారు వాటిని వరపడ్డవారికి వెదచల్లరు.అర్జున తపస్సు కార్యక్రమానికి తిరుపతికి చెందిన గాలివేణుగోపాల్ నాయుడు ఆనందమ్మ కుటుంబ సభ్యులు పవన్ కుమార్ జీవన్ కుమార్ ఉభయదారులుగా వ్యవహరించారు.మూడుపూటలాఎన్ ఆర్ కమ్మ పల్లి గ్రామానికి చెందిన దద్దాల శంకర్ నాయుడు కోమలమ్మ కుటుంబ సభ్యులు హనుమంత నాయుడు మాలతి భక్తులకు అన్న ప్రసాద వితరణ గావించారు. ప్రధాన అర్చకులు హరి ఆచారి, అర్చకులు అరవింద్ ఆచారి,దివంగత అర్చకులు బ్రహ్మర్షి వెంకటరత్నమాచారి శిష్య బృందం ద్రౌపతి మాతకు పాండవులకు పరివార దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.హరికథ భాగవతారని జ్యో ష్నా రాకయుక్తంగా హరికథ గానం చేశారు. రాత్రి శ్రీ వెంకటేశ్వర కళానాట్యమండలి వారు పౌరాణిక నాటకాన్ని ప్రదర్శించారు.ధర్మకర్త రమేష్ ,గ్రామ పెద్దలు భక్తులకు ఎలాంటి సమస్యల తలత్తెకుండా చర్యలు చేపట్టారు

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా జాబ్ మేళాని ప్రారంభించిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం






ఏలేశ్వరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను బుధవారం నిర్వహించారు.ఈ జాబ్ మేళా కి ముఖ్యఅతిథిగా ప్రత్తిపాడు నియోజకవర్గ శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ హజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మీడియాతో మాట్లాడుతూ ప్రతి నిరుద్యోగ యువత ఈ మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని దాదాపు పది కంపెనీలు పైగా ఈ జాబ్ మేళాలో పాల్గొనడం జరిగిందని,నిరుద్యోగం లేకుండా చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి బాబి, ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి,కౌన్సిలర్లు బోదిరెడ్డి గోపాలకృష్ణ (గోపి )మూది నారాయణస్వామి, మాజీ జడ్ పి టి సి జ్యోతుల పెదబాబు,కళాశాల ప్రిన్సిపాల్ డా.కె ఎస్ ఎస్ రాజశేఖర్,కర్రోతు బాబ్జి, డి.ఎస్.డి. ఎం. కొండలరావు, స్కిల్ డెవలప్మెంట్ కోఆర్డినేటర్ ఎన్ సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ వివేకానంద పార్కులో వెలిగిన దీపాలు.

### స్పందించిన నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ కేటీ సుధాకర్

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ





కాకినాడ వివేకానంద పార్కులో లైట్లు వెలగకపోవడం, పాములు సంచరిస్తున్నాయని వార్తలు రావడంతో కాకినాడ నగరపాలక సంస్థ అధికారులు బుధవారం స్పందించారు.. ఆరుగురు సిబ్బంది తో 15 లైట్లను వెలిగించారు. అండర్ గ్రౌండ్ కేబుల్ దెబ్బ తినడంతో ఈ సమస్య తలెత్తిందని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. ఈ సమస్యను నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ కే. టీ. సుధాకర్ దృష్టికి వెళ్లడంతో ఆయన స్పందించి వెంటనే చర్యలకు పూనుకున్నారు. లైట్లు వెలగడంతో ఆ ప్రాంతమంతా వెలుగులతో ఆహ్లాదకరంగా తయారయింది. అయితే పాముల బెడదను తీర్చవలసి ఉంది. పాములు పట్టుకునే వాళ్లతో సంప్రదిస్తున్నామని ఆ సమస్యను కూడా పరిష్కరిస్తామని అడిషనల్ కమిషనర్ సుధాకర్ తెలిపారు.దీంతో పార్కులో లైట్లు వెలగడంతో నిత్యం వాకింగ్ చేసే వాకర్స్ ఆనందం తో కూడిన సంతోషన్ని వ్యక్తం చేస్తున్నారు.

## కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు మోసపూరిత హామీలు ఇచ్చింది: ఎమ్మెల్సీ బొమ్మి

ప్రజాభూమి అమలాపురం



కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలు తుంగలో తొక్కిందని అధికారంలోకి వచ్చేందుకు అమలు చేయలేని హామీలు ఇచ్చిందని ఎమ్మెల్సీ బొమ్మి ఇశ్రాయేల్ ఆరోపించారు.అమలాపురం నియోజకవర్గం పేరూరు గ్రామంలో బుధవారము జరిగిన బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ దాసరి అరుణడేవిడ్ నివాసం నుండి ఇంటింటి కార్యక్రమాన్ని శాసన మండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయెల్ ప్రారంభించారు. ఈకార్యక్రమం లో సర్పంచ్ దాసరి అరుణ వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అమలాపురం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు గుత్తుల చిరంజీవి మండలం అధ్యక్షులు కూడుపూడి భాగ్యలక్ష్మి జడ్పీటీసీ సభ్యులు పందిరి శ్రీహరి రాంగోపాల్ కూడుపూడి వెంకటేశ్వర రావు వైస్ ఎంపీపీ నాగాబత్తుల బాలకృష్ణ నడిపూడి సర్పంచ్ చెల్లుబోయిన నాని పేరూరు గ్రామ కమిటీ అధ్యక్షులు చోల్ల ంగి సుబ్బి రామ్ వాసంశెట్టి శ్రీను దొంగ ఆంజనేయులు బోడస కుర్రు ఎంపీటీసీ సభ్యులు శాంతి భవాని పంచాయతీ పాలక వర్గ సభ్యులు (వైస్సార్సీపీ) లక్ష్మినారాయణ కట్టా శ్రీనివాస్ ఇళ్ల శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీ సభ్యులు దాసరి నాగేశ్వరావు మట్టపర్తి బాబీ మాజీ వార్డ్ సభ్యులు మొటూరి చంద్రమోహన్ బడుగు వెంకటరమణ ఇందుపల్లి గ్రామకమిటి అధ్యక్షులు కూడుపూడి ప్రసాద్ వైస్సార్సీపీ నాయకులు యిళ్ల ఏడుకొండలు, కొప్పిశెట్టి ప్రసాద్ నాగాబత్తుల బుల్లబ్బులు, భానోజీ కొండా ముత్తాబత్తుల సత్యనారాయణ ఆనంద్ గోసంగి సత్యనారాయణ సరేళ్ళ రామకృష్ణ మట్టపర్తి నాగేంద్ర పేరూరు వైస్సార్సీపీ కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సతీమణి మణిమ్మ పుట్టినరోజు వేడుకలు



ప్రజా భూమి జగ్గంపేట

జగంపేట మండలం ఇర్రిపాక ఎమ్మెల్యే స్వగృహంలో జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ గారి సతీమణి మణిమ్మ పుట్టినరోజు వేడుకలు గండేపల్లిమండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతుల మోహనరావు ఆధ్వర్యంలో ఘనంగా వేడుక లు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ కట్ చేసి మణిమ్మ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రాధాకృష్ణుల చిత్రం జ్ఞాపికగా అందించారు. ఈ సందర్భంగా మోహనరావు మాట్లాడుతూ ఇంటికి వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించి భోంచేసి వెళ్ళండి అంటూ సంబోధించే అన్నపూర్ణేశ్వరి మణిమ్మఅని వారు మరెన్నో పుట్టినరోజు జరుపుకోవాలని ఆ శివకేశవరాజు ఆశీస్సులు ఆ దంపతులపై ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో అక్కిన సుదర్శన్ రావు, బొల్లిన సతీష్ కుక్కల రమేష్, కుక్కల మహాలక్ష్మి, రండి మనీష్, కొప్పుల నాగరాజు, ఇస్పాపూ దుర్గాప్రసాద్, టెంక నాగరాజు తదితరులు పాల్గొన్నారు




## నియోజవర్గానికే అన్నపూర్ణేశ్వరి జ్యోతుల మణిమ్మ మండల టిడిపి అధ్యక్షులు జీనుమణి బాబు

### - ఘనంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సతీమణి మణిమ్మ పుట్టినరోజు వేడుకలు



ప్రజా భూమి జగ్గంపేట

జగంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ సతీమణి మణిమ్మ పుట్టినరోజు వేడుకలు జగ్గంపేట మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇర్రిపాక ఎమ్మెల్యే స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీను మణిబాబు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, టౌన్ టిడిపి అధ్యక్షులు పాంద్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, అడబాల వెంకటేశ్వరరావు, తదితరులు జ్యోతుల మణిమ్మ ను ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందించి ఆశీస్సులు తీసుకున్నారు. కోడలు జ్యోతుల లక్ష్మీదేవి, మనవడు జ్యోతుల అనీష్ నెహ్రూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గానికి అన్నపూర్ణేశ్వరిగా పేరు సంపాదించుకుని ఇంటికి ఎవరు వచ్చినా భోజనం చేసి వెళ్ళండి అంటూ పలకరించే మా అందరి అమ్మ జ్యోతుల మణిమ్మ పుట్టినరోజు సందర్భంగా మా అందరికీ పండగ దినంగా ఉందని ఆమె ఆధ్వర్యంలో ఇర్రిపాకను ఆధ్యాత్మిక కేంద్రంగా రూపొందించి నిత్యం శివకేశ్వర పూజించుకునే వీరి కుటుంబానికి ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని నిండు నూరేళ్ల హాయ్ ఆరోగ్యాలతో మరెన్నో సేవా కార్యక్రమాలతో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్తకొండ బాబు, మండల తెలుగు యువత అధ్యక్షులు రాయి సాయి, వెలిశెట్టి బుజ్జి, వేములకొండ జోగారావు, పీలా మహేష్, నండ్ల చిరంజీవి, నేదురి గణేష్, పలివెల యేసు రాజు, వైభోగల శ్రీను, వాకా గోవింద్ రెడ్డి, ముక్క పాలు బాబు, కొఠారి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## రైల్వే జీఎంకు ఘనంగా వీడ్కోలు

ప్రజా భూమిసామర్లకోట,



ప్రత్యేక రైలులో వేడుతున్నదక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీ వాత్సవ కు బుధవారం సామర్లకోట రైల్వే స్టేషన్లో ఘనంగా వీడ్కోలు పలికారు.

జిల్లాలో తుని నుండి రాజమండ్రి మీదుగా విజయవాడ సెక్షన్ పరిధిలో జిఎం సంజయ్ కుమార్ శ్రీవాత్సవ బుధవారం ప్రత్యేక రైలులో విండో ఇన్స్పెక్షన్ ద్వారా సామర్లకోట మూడో నెంబర్ ప్లాట్ఫారంకు చేరుకున్నారు. ప్రత్యేక రైలుకు రైల్వే స్టేషన్ మేనేజర్ ఎం రమేష్ ఆధ్వర్యంలో పచ్చ జెండా ఊపి వీడ్కోలు పలికారు. వీడ్కోలు కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె.విగిరి, సీనియర్ సెక్షన్ ఇంజనీర్లు వి.రామ సుబ్బారావు, రమణ, సంజీవ్ కుమార్, చిరంజీవి,హెల్త్ ఇన్స్పెక్టర్ కళ్యాణి, చీఫ్ కమర్షియల్ ఇన్స్పెక్టర్ మహేష్, టికెట్ చెకింగ్ ఇన్స్పెక్టర్ చైతన్య, ఆర్ పి ఎఫ్ ఎస్ ఐ ప్రవీణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాభూమి


## మెగా జాబ్ మేళాలో 227 మందికి ఉద్యోగాలు లభ్యం

**ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:**

గుంతకల్లులోని ఎస్ కెపి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాలో 227 మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయి. ఈ జాబ్ మేళాకు 453 మంది నిరుద్యోగులు హాజరయ్యారు. వివిధ రంగాలకు చెందిన 10 ప్రముఖ కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించగా 227 మందిని ఎంపిక చేశారు. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం చొరవతో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, సీడప్ వారు సంయుక్తంగా మంగళవారం జాబ్ మేళా నిర్వహించిన సంగతి తెలిసిందే. ఎంపికైన అభ్యర్థులకు స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ జిల్లా కో – ఆర్డినేటర్ ప్రతాప్ రెడ్డి, సీడప్ ప్లేస్మెంట్ ఆఫీసర్ మహేష్, కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మయ్య నియామక పత్రాలను అందజేశారు.

## ఎరువుల దుకాణాలు ఆకస్మిక తనిఖీ



**ప్రజా భూమి, గుంతకల్లు ప్రతినిధి:**

పట్టణంలోని ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారిణి డి. లీనా వసుంధర బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ మేరకు ఏఓ సిఎస్ డిటి సుబ్బలక్ష్మి తదితర సిబ్బందితో కలసి పట్టణంలోని అన్నదాత అగ్రో ఏజెన్సీస్, కాశీ విశ్వేశ్వర ఆగ్రో ట్రేడర్స్ షాపులను తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ఆయా ఎరువుల దుకాణాల్లో యూరియా, డిఏపి, కాంప్లెక్స్ ఎరువులను తనిఖీ చేశారు. దుకాణంలో ఉన్న స్టాకుకు, మిషన్ బ్యాలెన్స్ను పరిశీలించారు. కాశీ విశ్వేశ్వర అగ్రో ట్రేడర్స్ లో ఫామ్ ఓల అనుమతులు లేకుండా అమ్మకాలు సాగిస్తున్నందుకుగాను సుమారు రూ.24,206 విలువచేసే 4.95 మెట్రిక్ టన్నుల యూరియాను సీజ్ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర మాట్లాడుతూఏ డీలర్ అయినా ఎరువుల ధరలను అధిక రేటుకు అమ్మితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతులు లేని ఎరువులను విక్రయిస్తే చేస్తామన్నారు. నాణ్యత కలిగి అనుమతులు కలిగిన ఎరువులను ఎమ్మార్పీ ధరలకే రైతులకు అమ్మాలని సూచించారు.

## ఆలయమునకు విరాళం: ఆలయ కమిటీ అధ్యక్షురాలు సంకారపు జయశ్రీ



**ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి**

ధర్మవరం పట్టణంలోని సిద్దయ్య గుట్ట వద్ద గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం నూతన నిర్మాణం ఆలయ కమిటీ వారు చేపట్టుతున్నారు. ఇందులో భాగంగా ఆలయ నిర్మాణం నిమిత్తం పట్టణంలోని జగ్గా చంద్రకళ వారి భర్త జ్ఞాపకార్థం లక్ష రూపాయల నగదును విరాళంగా అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షురాలు సంకారపు జయ శ్రీ ఆలయ కమిటీ తరపున జగ్గా చంద్రకళ కుటుంబానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, కుటుంబం పేరిట ప్రత్యేక పూజలను నిర్వహించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రాధాన్యతా అంశాలపై దృష్టిని సారించాలి

### పెండింగ్ పనులను వేగవంతం చేయాలి ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ శర్మ



**ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి**

ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై ప్రత్యేక దృష్టిని సారించి, వాటిని అమలు చేయాలని, అలాగే సి.యం.ఓ., మంత్రులు, ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ, రెవెన్యూ సెక్టార్, పి జి ఆర్ ఎస్, వివిధ సేవా పోర్టర్ల ద్వారా వచ్చిన ఫిర్యాదుల పెండింగ్ పనులను వేగవంతం చేసి ఎప్పటికప్పుడుపరిష్కరించాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి డివిజన్, మండల స్థాయి రెవెన్యూ సెక్టార్ తదితర అంశాలకు సంబంధించిన అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ కలెక్టర్ సమీక్షిస్తూ ముఖ్యంగా వివిధ రీతిలో వచ్చిన ఫిర్యాదులపైస్పందించి వాటిని క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో ఆయా శాఖలో పని చేస్తున్న ఉద్యోగ సిబ్బంది సేవలను వినియోగించుకొని అర్జీదారులు సంతృప్తి పొందే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు మంచి చేసేలా అధికారులు ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు.ప్రస్తుత వర్షాకాలంలో పంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య పనులు క్రమం తప్పకుండా చేపట్టాలని అలాగే, చెత్త సేకరించి తరలించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ అంశంలో సంబంధిత శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి ఎలాంటి సమస్యలు లేకుండా పర్యవేక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. పౌరసరఫరా, పిజిఆర్ఎస్ , ఐ వి ఆర్ ఎస్ చుక్కల భూముల ప్రక్రియ తదితర అంశాలలో పురోగతిని సాధించాలని, క్షేత్రస్థాయిలో ఉన్న తాసిల్దారులు, సి ఎస్ డి టి లు పిఎఫ్ షాపుల తనిఖీ తో పాటు నిత్యావసర సరుకులు సక్రమంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఇంచార్జ్ కలెక్టర్ ఆదేశించారు. గుంతకల్, ఉరవకొండ, బొమ్మనహల్ , పామిడి ఎల్లనూరు ,యాడికి తదితర మండలాల్లో రీఓపెన్ కేసులు ఉన్నందున వాటిని సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ సహార్, అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు, డీఎస్ఓ వెంకటేశ్వర్లు, హౌసింగ్ పీడీ శైలజ , ఈజీ ఆర్ ఎస్ తాసిల్దార్ వాణిశ్రీ, సర్వే ఏ.డి. రూప్ల నాయక్, కలెక్టరేట్ సూపర్డెంట్లు యోగేశ్వరి దేవి రియాజుద్దీన్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి తోనే అన్ని వర్గాల సంక్షేమం

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**

తెలుగుదేశం పార్టీతోనే అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందని టిడిపి పార్టీ మండల అధ్యక్షులు హెచ్ఎన్ రాము, నాయకులు పేర్కొన్నారు. బుధవారం తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'సుపరిపాలనకు తొలి అడుగు' కార్యక్రమాన్ని రూరల్ మండలం కొటిపి పంచాయతీలో నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటింటికి వెళ్ళి ఈ ఏడాది పరిపాలనలో కూటమి ప్రభుత్వం అందించిన పథకాల గురిం చి వివరించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ, గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్థ నారాయ ణ రెడ్డి, అరుణాచల రెడ్డి, మాజీ జడ్పీటీసీ ఆదినారాయణ, ఐటీడీపి రామాంజి, శ్రీరాములు, ప్రదీప్, సర్పంచ్లు చెకిరప్ప, మంజు, హనుమంతు, టి జి నాగ రాజు, ఉమ్మశంకర్ రెడ్డి, ఎంపీటీసీ శివ, మాజీ ఎంపీటీసీలు అంజి, ప్రకాష్, రామ చంద్ర, శంకర, మదన్ గోపాల్ రెడ్డి, అంజిన్ రెడ్డి, రషీద్, వెంకటరమ ణప్ప, బాబు, అదినారాయణప్ప, నగేష్, భరత్ స్వామి, మల్లప్ప, శివప్ప, మూర్తి, వేణు, నంజుండప్ప, గ్రామ కమిటీ అధ్యక్షులు అమర్ నారాయణ, పాపన్న , నారాయణప్ప, రామకృష్ణ, అశ్వత, గోపాల్ రెడ్డి, అంజిన్ రెడ్డి, బాబు రెడ్డి, రామగిరి సూరి తదితరులు పాల్గొన్నారు.



## విద్యతో పాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు -క్రీడా పోటీల్లో ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించడం ద్వారా భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన క్రీడా పోటీలను మహాత్మాగాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మున్సిపల్ చైర్మన్ ప్రారంభించారు. ఇందులో భాగంగా కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ విభాగాల్లో 22 సంవత్సరాల లోపు పురుషులు, మహిళల క్రీడా జట్లను ఎంపిక చేశారు. ఈ ఎంపికలకు జిల్లా నలుమూలల నుంచి దాదాపు 200 మంది పురుషులు 150 మంది మహిళలు పాల్గొన్నారు. ఎంపికైన జిల్లా జట్లు తిరుపతి నందు ఈనెల 11వ తేదీ నుండి 15వ తేదీ వరకు నిర్వహించే జోనల్ స్థాయి పోటీలలో పాల్గొంటారని క్రీడాధికారులు తెలిపారు. అక్కడ గెలుపొందిన జట్లు విజయవాడలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ, క్రీడల అభ్యసనం వల్ల మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా క్రీడల అధికారిఉదయ భాస్కర్, ఎంజీఎం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాండురంగనాయకులు, శ్రీ సత్యసాయి జిల్లా ఎస్ జి ఎఫ్ కార్యదర్శి మొరార్జీ యాదవ్, జిల్లా పిడి, పిఈటిల అధ్యక్షులు శివ కుమార్, రాష్ట్ర పిడి, పీఈటిల అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి సురేష్ కుమార్ లతో పాటు వివిధ పాఠశాలల పీడీలు, పిఈటిలు పాల్గొన్నారు.

## యువకులు ఉద్యోగ కల్పన దిశగా అడుగులు వేయాలి

### -ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం సంపూర్ణ సహకారం
### - అవగాహన సదస్సులో మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్


**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



చదువుకున్న యువకులు ప్రభుత్వ ఉద్యోగ అవకాశాల కోసం ఎదురు చూడకుండా వారికి ఉన్న మేధా సంపత్తుతో ఎంతోమందికి ఉద్యోగ కల్పన దిశగా అడుగులు వేయాలని, అప్పుడే రాష్ట్రం, దేశం అభివృద్ధి దిశగా పయనిస్తుందని మునిసిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ర్యాంప్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశ్రామికవేత్తలకు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు మేధో సంపత్తి హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిశ్రమల అధికారి నాగరాజు మేధా సంపత్తి, హక్కులు, ఎలా రిజిస్టర్ చేసుకోవాలి, ఎక్కడ రిజిస్టర్ చేసుకోవాలి, వాటి ప్రాముఖ్యత, ఏదైనా సమస్య ఉత్పన్నమైనప్పుడు దానిని ఎలా పరిష్కరించుకోవాలి, పరిశ్రమల అవసరాల గురించి, నూతన పారిశ్రామిక పాలసీల గురించి క్లుప్తంగా వివరించారు. అదేవిధంగా హైదరాబాదుకు చెందిన ఎన్ ఐ – ఎం ఎస్ ఎం ఈ సంస్థ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించి ఔత్సాహిక పారిశ్రామికవేత్తల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇలాంటి కార్యక్రమాలను పారిశ్రామిక వేత్తలతో పాటు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పరిశ్రమలను స్థాపించడానికి ముందుకు వచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలను అందిస్తుం దన్నారు. పరిశ్రమలను స్థాపించడానికి ముందుకు రావాలన్నారు. ఇలా ముందుకు వస్తే ఉద్యోగం కోసం మీరు ఎదురు చూడకుండా ఎంతోమందికి మీరు ఉద్యోగాలను ఇచ్చి వారి కుటుంబాలకు అండగా నిలవడానికి సాధ్యమవుతుందన్నారు. అవగాహన సదస్సులు చెప్పిన అంశాలను క్లుప్తంగా అర్థం చేసుకొని, పరిశ్రమలను స్థాపించడానికి ముందుకు రావాలన్నారు. అలాంటివారికి ప్రభుత్వంతో పాటు తాము సైతం అన్ని విధాల సహాయ సహకారాలను అందిస్తామన్నారు. ఈ సదస్సులో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ బేవినహల్లి ఆనంద్, పరిశ్రమల శాఖ ఉపసంచాలకులు, ఎన్ ఐ -ఎం ఎస్ ఎం ఈ ప్రతినిధులు, ఇతర అధికారులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

## ఎస్ కెపి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం

**ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:**



స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం చొరవతో గుంతకల్లు పట్టణంలోని అంబేద్కర్ నగర్ లో ఉన్న ఎస్ కెపి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థి నీ విద్యార్థులకు బుధవారం నుండి మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. కళాశాలలో మంగళవారం జరిగిన మెగా జాబ్ మేళా కార్యక్రమం సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం దృష్టికి కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మయ్య మధ్యాహ్నం సమయంలో విద్యార్థినీ విద్యార్థులు భోజన సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ప్రస్తావించారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే భోజన వసతి కల్పిస్తారని హామీ ఇచ్చారు. హామీ ఇచ్చిన మరుసటి రోజు బుధవారం నుండే కళాశాలలో చదువుకునేందుకు వస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం సౌకర్యం కల్పించాల్సిందిగా తన సోదరుడు, గుంతకల్లు టిడిపి ఇంచార్జి గుమ్మనూరు నారాయణస్వామిని పురమాయించారు. దీంతో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి బుధవారం నుండి కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులకు మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించారు. ఈ సౌకర్యం ప్రతిరోజు కొనసాగిలా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలోని ఏ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కూడా ఇప్పటివరకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేసిన దాఖలాలు లేవు. అయితే కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. లక్ష్మయ్య అభ్యర్థన మేరకు అడిగిన తక్షణమే ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కళాశాలలో మధ్యాహ్న భోజన సౌకర్యం ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం అవుతోంది. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. లక్ష్మయ్య, అధ్యాపక బృందంతోపాటు విద్యార్థినీ విద్యార్థులు కూడా మధ్యాహ్న భోజన పథకం ఏర్పాటు చేసినందుకుగాను ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంకు, ఆయన సోదరుడు గుంతకల్లు టిడిపి ఇంచార్జి గుమ్మనూరు నారాయణస్వామి లకు కృతజ్ఞతలు తెలిపారు.

## దివ్యాంగులకు అన్ని సేవలు అందించడమే కేంద్రం యొక్క లక్ష్యం

### మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు

**ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి**





దివ్యాంగులకు అన్ని సేవలను అందించడమే సాక్ష్యం దివ్యాంగ సేవ కేంద్రం యొక్క ముఖ్యము అని మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు గాంధీ నగర్ లో ఈ సేవ కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ,ఈ కేంద్రంలో యు డి ఐ డి కార్డులకు దరఖాస్తు చేసుకోవచ్చని, సదరం సర్టిఫికెట్లకు సంబంధించిన సమాచారం అందిస్తారని,కేంద్ర ప్రభుత్వం ద్వారా నెల్లూరు సి ఆర్ సి ద్వారా అందించబడే ఉపకరణాలకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ దివ్యాంగ పథకాలపై అవగాహన కల్పించి దరఖాస్తులను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. దృష్టిలోపం ఉన్నవారికి బ్రెయిలీ పుస్తకములు ఉచితంగా పంపిణీ చేయబడునని తెలిపారు.టెట్టు, సిటీఈటీ, యూపీఎస్సీ, ఏపీపీఎస్సీ, డీఎస్సీ లాంటి ప్రభుత్వ నోటిఫికేషన్ల దరఖాస్తు చేయించబడునని తెలిపారు. చదువుకున్న దివ్యాంగ విద్యార్థులకు నేషనల్ స్కాలర్షిప్ పోర్టల్ నందు దరఖాస్తు చేయించబడినది తెలిపారు.ఈ విధంగా దివ్యాంగులకు ఎన్నో అవసరమైన సమాచారాన్ని, పోటీ పరీక్షలను, పరిష్కరించే దిశగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు.ఇలాంటి సేవా కేంద్రాలు దివ్యాంగుల ఆత్మవిశ్వాస్వాన్ని పెంపొందించే దిశగా ఒక గొప్ప అడుగు వేయడం అని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ జిల్లా సహకార్య వాహ శరత్జి,సాక్ష్యం జిల్లా కన్వీనర్ పవన్కుమార్, డాక్టర్ సుబ్బారావు, శైలేంద్ర,సుధాకర్, లలితా పాల్గొన్నారు.

## పార్లమెంటులో ప్రస్తావించిన అనంతపురము ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

### ఎంపీ లాడ్స్ నిధులు పెంచాలి .. జీఎస్టీ మినహాయించాలి

**ప్రజాభూమి, అనంతపురము**




పార్లమెంట్ సభ్యుల (ఎంపీ) పార్లమెంట్ స్థానిక ప్రాంత అభివృద్ధి నిధులు (ఎంపీ లాడ్స్)ను పెంచాలని, అలాగే ఈ నిధులకు జీఎస్టీని మినహాయించాలని లోక్సభలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ విన్నవించారు. పార్లమెంట్లో ఆయన నిబంధన 377 కింద మాట్లాడుతూ, సభ్యుల స్థానికాభివృద్ధి పథకం (ఎంపీ లాడ్స్)లో తక్షణ మార్పులు చేపట్టాల్సిన అవసరాన్ని గట్టిగా ప్రస్తావించారు. 2011 నుంచి ప్రతి ఎంపీకి ఎంపీ లాడ్స్ కింద సంవత్సరానికి కేటాయించే రూ.5 కోట్ల నిధులు ఈ రోజుల్లో ద్రవ్యోల్బణం, నిర్మాణ వ్యయాల పెరుగుదల, ప్రజా అవసరాల పెరుగుదలతో తక్కువగా మారిపోయాయని, అభివృద్ధికి చాలడం లేదని పేర్కొన్నారు. అనంతపురం వంటి విస్తృత గ్రామీణ నియోజకవర్గాల్లో తాగునీటి కొరత, రహదారి లేమి, అభివృద్ధి లోపాలు వంటి సమస్యలు పెరుగుతున్న తరుణంలో, ప్రస్తుత నిధులు ప్రాథమిక అవసరాలకే సరిపోవడం లేదన్నారు.కనుక ప్రతి ఎంపీకి ఎంపీ లాడ్స్ కింద నిధులను కనీసం రూ.10 కోట్లకు పెంచాలని కోరారు. అలాగే ఆ నిధులతో చేపట్టే అభివృద్ధి పనులపై జీఎస్టీ విధించడాన్ని తప్పుపడుతూ.. "ఇది లాభాపేక్షలేని, ప్రజా సంక్షేమ పథకమైన ఎంపీ లాడ్స్ యొక్క అసలు ఉద్దేశానికి విరుద్ధమని అభిప్రాయపడ్డారు. కేంద్రం అమలు చేస్తున్న ఇతర సంక్షేమ పథకాల మాదిరిగానే, నిధుల పనులకూ జీఎస్టీ మినహాయింపు కల్పించాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో ఆయన ఆర్థికమంత్రిని, గణాంకాలు కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖను ఈ మేరకు డిమాండ్లు పరిశీలించాలని కోరారు. ఈ చర్యల ద్వారా రాయలసీమ వంటి వెనుకబడిన ప్రాంతాల్లో గ్రామీణ అభివృద్ధికి బలమైన తోడ్పాటు అందుతుందని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.

## ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి

### వాచ్ డాగ్ కమిటీ సమావేశంలో డిఆర్ఓ మలోలా

**ప్రజాభూమి, అనంతపురము**

పంచాయితీ, మునిసిపాలిటీ పరిధిలో ఉన్న నీటి వనరుల ఆక్రమణలను గుర్తించి ప్రభుత్వ నిబంధనల మేరకు అట్టి వారిపై నోటీసులు జారీ చేసి తొలగించే విధంగా సత్వర చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ మలోలా సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని మినీకాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా స్థాయి నిఘా కమిటీ (వాచ్ డాగ్ కమిటీ) సమావేశాన్ని డిఆర్ఓ నిర్వహించి పలు ఆదేశాలు సూచనలు జారీ చేశారు.ఈ సందర్భంగా డి ఆర్ ఓ మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో చెరువులు, నీటి వనరులు, ట్యాంక్ బెడ్స్ లో ఉన్న ఆక్రమణలను అర్బన్ ప్రాంతంలో మున్సిపల్ కమిషనర్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు సమన్వయంతో ఒక బృందంగా క్షేత్రస్థాయిలో వెళ్లి అక్కడ ఉన్న వాస్తవ స్థితిగతులను పరిశీలన చేసి ఆక్రమణలను గుర్తించి వాటిని తొలగించాలని, నీరు సాఫీగా వెళ్లేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ.386 ప్రకారం ఇంతకుముందు ఎన్ని చెరువులు, నీటి వనరులు ఆక్రమించారు, వాటిలో ఎన్ని ఆక్రమణలు తొలగించారు ఈ సందర్భంగా సమీక్షించారు. వచ్చే సమావేశంలో ఈ అంశాలలో పురోగతిని సాధించాలని జిల్లా రెవెన్యూ అధికారి తెలిపారు. ఆక్రమణలను గుర్తించి వాటిని వారంలోగా తొలగించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్సీ విశ్వనాథరెడ్డి, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరి దేవి, పంచాయతీరాజ్, టౌన్ ప్లానింగ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉపఎన్నికల ప్రచారంలో వేడి :

## ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఇరగం రెడ్డి సుబ్బారెడ్డిని గెలిపించండి!

ప్రజా భూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట మండలంలోని జెడ్పీటీసీ ఉపఎన్నికల ప్రచారం ఊపందుకుంది. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ ఇరగం రెడ్డి సుబ్బారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలనే నినాదంతో పార్టీ నేతలు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను ఒప్పిస్తున్నారు.ప్రచారంలో భాగంగా ఒంటిమిట్ట టౌన్‌లో నర్వకాటి పల్లి గ్రామంలో నిర్వహించిన భారీ గా ప్రచారం నిర్వహించారు పలువురు ప్రముఖ నేతలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీ, రాజ్యసభ సభ్యులు మరియు తిరుపతి పార్లమెంట్ పరిధి పరిశీలకులు మేడా రఘునాథ్ రెడ్డి గారు, కడప నగర జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి. రవీంద్రనాథ్ రెడ్డి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి హాజరయ్యారు.అలాగే, లక్కిరెడ్డిపల్లి మాజీ శాసనసభ్యులు, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డెప్పగారి రమేష్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ రామచంద్ర రెడ్డి, నందలూరు ఎంపీపీ మేడా విజయ భాస్కర్ రెడ్డి, రాజంపేట మున్సిపల్ ఛైర్మన్ పోల శ్రీనివాస్ రెడ్డి, మాజీ సోషల్ వెల్ఫేర్ బోర్డు ఛైర్మన్ పులి సునీల్ కుమార్, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, పాక సురేష్, రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షుడు షఫీ తదితర నేతలు ప్రచారంలో పాల్గొన్నారు.మండలంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఎన్నికల వేడిని పెంచారు. ప్రజలకు సంక్షేమ పథకాలను చేరువ చేస్తూ, అభివృద్ధిని సాధించడంలో సుబ్బారెడ్డి కీలక పాత్ర పోషించబోతున్నారని, ఆయనను గెలిపించడమే ప్రజల అభివృద్ధికి బలమని నాయకులు అన్నారు."ఫ్యాన్ గుర్తుకే ఓటు… అభివృద్ధి మాలోనే ఉంది" అని నినాదాలు గుప్పిస్తూ ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు ఆకేపాటి వేణుగోపాల్ రెడ్డి, మేకపాటి నందకిషోర్ రెడ్డి, మండల అధ్యక్షుడు టి శివారెడ్డి కూండ్ల ఓబుల్ రెడ్డి, సర్పంచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, మైనార్టీ నాయకుడు జాకీర్ హుస్సేన్, యువ నాయకుడు రవి రెడ్డి, శివ నారాయణ, సుబ్బారెడ్డి వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ ఒంటిమిట్ట కోదండరామ స్వామివారిని దర్శించుకున్న చమర్తి జగన్ మోహన్ రాజు, అడ్డలూరు ముద్దు కృష్ణారెడ్డి



ప్రజా భూమి ఒంటిమిట్ట:

ఒంటిమిట్ట మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ కోదండరామస్వామి దేవాలయాన్ని నేడు ఉదయం రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు, ఒంటిమిట్ట మండల జడ్పీటీసీ తెలుగుదేశం అభ్యర్థి అడ్డలూరు ముద్దు కృష్ణారెడ్డి సందర్శించారు. జడ్పిటిసి ఉప ఎన్నికల ప్రచార కార్యక్రమం సందర్భంగా స్వామివారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా సీతారామలక్ష్మణుల దివ్య దర్శనం పొందిన వారు, తన పార్టీ అభ్యర్థికి ప్రజల సహకారం తప్పకుండా లభిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈనెల 12న జరగబోయే జడ్పీటీసీ ఎన్నికల్లో ఎటువంటి ఆటంకాలు లేకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిగి, ప్రజలు తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి ముద్దు కృష్ణారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ స్వామివారి ఆశీస్సులు పొందారు.చమర్తి జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ "ప్రజలతో నేరుగా మాట్లాడితే వారి మద్దతు స్పష్టంగా తెలుస్తోంది. మా అభ్యర్థి మంచి పేరు ఉన్న వ్యక్తి. ఆయన విజయాన్ని స్వామివారి ఆశీస్సులతో నిర్ధారించుకుంటాం" అని అన్నారు హరినాథ్ రెడ్డి, విజయ్ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఒక్కఅవకాశం ఇవ్వండి... అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తా

## జడ్పీటీసీ ఉపఎన్నికల ప్రచార జోరు పెంచిన ఎన్డీయే కూటమి అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల మండల జడ్పీటీసీ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా బుధవారం పులివెందుల మండలంలోని నలపురెడ్డిపల్లె, ఎర్రబల్లె తండాలో ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి లతా రెడ్డి, తనయుడు మారెడ్డి రామ్ రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి సైకిల్ గుర్తుపై ఓటు వేసి వేయించి గెలిపించాలని ఓటర్ల ను అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక అవకాశం ఇవ్వాలని అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తా అన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. మీ సమస్యలన్నిటికీ పరిష్కారం దక్కాలంటే ఒక్కసారి నాకు అవకాశం ఇవ్వాలని సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీ తో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై టిడిపి వర్గీయులు వరుస దాడులు

## పులివెందుల ఉప ఎన్నికలలో ఘర్షణ వాతావరణం-మోహరించిన పోలీసులు

ప్రజాభూమి,పులివెందుల



ఈనెల 12వ తేదీ జరగబోవు జడ్పిటిసి ఉప ఎన్నికలలో భాగంగా పులివెందుల మండల పరిధిలోని నల్లగొండ వారి పల్లె గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనుచరులు వేల్పుల రామ లింగారెడ్డి ( రాము,) ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ లు వైకాపా అభ్యర్థి హేమంత్ రెడ్డిని గెలిపించాలని ప్రచార కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ విషయాలు తెలుసుకున్న టిడిపి వర్గీయులు రాడ్లు కట్టెలు వారిపై దాడికి దిగారు. ఈ దాడులలో ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ ,వేల్పుల రామలింగారెడ్డి (రాము)కు తీవ్ర గాయాలయ్యాయి వారిని గ్రామ స్తులు హుటా హుటిన ఒక ప్రైవేట్ ఆస్పత్రికి వైద్య చికిత్సల కోసం తరలించారు. ఈ విషయం తెలు సుకున్న ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, రాచమల్లు ప్రసాద్రెడ్డి, వైకాపా నాయకులు హుటాహుటిన ఆసుపత్రికి చేరుకొని వివరాలను అడిగి తెలుసు కున్నారు. నల్లగొండ వారి పల్లి గ్రామస్తుల వివరాల మేరకు వైకాపా నాయకులు సజావుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుంటే కొంతమంది కార్లలో వచ్చి వైకాపా నాయకుల వాహనాలను అడ్డగించి మారణాయుధాలతో కార్లను ధ్వంసం చేసి వారిని గాయాల పాలు చేశారని తెలిపారు. మంగళవారం కూడా సైదాపురం సురేష్ రెడ్డి (చంటి) తో కలిసి మొత్తం ఐదు మంది పై దాడి చేశారు. దాడిలో గాయపడిన అందరిని ఎంపీ అవినాష్ రెడ్డి,వైకాపా నాయకులు పరామర్శించారు.ఈ విషయాలు తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని ఘర్షణ వాతావరణ వివరాలను స్వీకరిస్తున్నారు.

# విదేశీ విద్యా దీవెన 2018 విద్యార్థి విద్యార్థిని ల తల్లిదండ్రుల పాలిట శాపం

కడప సిటీ ప్రజా భూమి

విదేశీ విద్యా దీవెన పేరిట 2018వ సంవత్సరంలో టీ డి పి ప్రభుత్వం అప్లై చేసుకున్న ప్రతి ఒక్క విద్యార్థి, విద్యార్థిని సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేసి, విజిలెన్స్ ఎంక్వయిరీ చేయించి అర్హులైన అభ్యర్థుల అందరకు శాంక్షన్ ఉత్తర్వులు ఇచ్చింది. 2019 వ సంవత్సరం ఎన్నికల లో గెలిచిన వైఎస్ఆర్ ప్రభుత్వం ఆ సంవత్సరం విదేశీ విద్యా దీవెనకు అర్హులైన అభ్యర్థుల పాలిట యమకింకరుల మాది రిగా తయారైన గత ముఖ్యమ %శీ%త్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్ర తి ఒక్క కార్పొరేషన్ లో ఉన్న నిధులు అన్నిటిని వైయస్సార్ పార్టీ స్వలాభం కోసం ఇచ్చిన మేనిఫెస్టోలో ఉన్న పథకాలకు మళ్లించుకుని, ఈ విదేశీ విద్య చదువుతున్న వైద్య విద్యార్థుల కు,ఎం ఎస్ సి విద్యార్థిని,వి ద్యార్థులకు చెల్లించవలసిన స్కాలర్షిప్ చెల్లించకపోవడం మూలాన వారి తల్లిదండ్రులు గవర్నమెంట్ వారు ఇంకా స్కాలర్షిప్ ఇస్తారు ఇస్తారు అని ఎదురుచూస్తూ వారి పిల్లల భ విష్యత్తు పాడవకుండా ఉండా లని అధిక వడ్డీలకు అప్పులు చేసి చదివించారు.వారు అప్పు లకు వడ్డీలు కట్టలేక ఉన్న ఆ స్తులు అమ్ముకొని రోడ్డున పడి నారు. కొంతమంది విద్యార్థినీ విద్యార్థుల తల్లితండ్రులు అప్పు కూడా దొరకక వారి పిల్లల భవిష్యత్తును మధ్యలో నే చదువు ఆపివేసి వేరే వృత్తి పనులకు పంపించుకోవటం జరిగినది. 2024 లో జరిగిన ఎన్నికలలో టిడిపి ప్రభుత్వం విజయం సాధించగా విద్యార్థి విద్యార్థినీల తల్లిదండ్రులు ఆ హా ఇంకా ఏముంది మా రొట్టి విరిగి నేతిలో పడింది అని స%శీ%తోషించారు.కానీ ఈ ప్రభుత్వం వచ్చి15 నెలలు జరుగుతున్న ప్పటికీ వారి యొక్క స్కాలర్షిప్ మీద కానీ తల్లితండ్రుల అప్పు ల బాధల గురించి గానీ ఆలోచి %శీ%చిన సంధాన పోలేదు అని తల్లిదండ్రులు వాపోతున్నారు. ఈ ప్రభుత్వంలో మంత్రి వర్యులునారా లోకేష్ బాబు ప్రజా దర్బాల్లో సమస్యలను పరి ష్కరించే విధానం చూసి వీరి పట్ల కూడా దయ తలచి, వీరి సమస్యను కూడా పరిష్కరి స్తారు అని ఆశించారు. గత ప్రభుత్వము టిడిపి వారు చే సిన మంచి పనులు అన్నిటినీ పక్కనపెట్టి టీడీపీ ప్రభుత్వాని కి చెడ్డ పేరు తీసుకురావటనికి ఎంత ప్రయత్నం చేసినా ప్రజ లు వైయస్సార్ పార్టీ నాయకు ల కుయుక్తులు గమనించి 2024 ఎలక్షన్ లో 11 అసెంబ్లీ సీట్లు కే వారిని పరిమతము చేశారు అన్నారు. మా యందు దయవుంచి మంత్రివర్యులు నారా లోకేష్ బాబు, ముఖ్యమ %శీ%త్రి వర్యులు నారా చంద్రబా బు మా సమస్యల్ని పరిష్కరిం చి, మేము అప్పులు తీర్చలేక ఆత్మహత్యలే శరణ్యముగా ఉన్నాము. మంత్రివర్యులు నారా లోకేష్ బాబు మాకు ఆ గతి పట్టకుండా కాపాడుతారు అన్న నమ్మకంతోటి ఈ విష యాన్ని ఎన్నిసార్లు వారి దృష్టికి తీసుకెళ్దాం అని ప్రయత్నించిన మాకు అపాయింట్మెంట్ దొరక ని కారణంగా ఈ మీడియా మాధ్యమాల ద్వారా అన్న వారి దృష్టికి వెళుతుంది అన్న ఒక మంచి ఉద్దేశ్యంతో ఈ మీ డియాకు ఇవ్వడమైనది.201 8 వ సంవత్సరంలో విదేశీవి ద్యా దీవెన కోసం అప్లై చేసుకు న్న విద్యార్థిని,విద్యార్థుల తల్లి దండ్రులుతెలియపరిచారు.

# రాచపల్లిలో హోరెత్తుతున్న కూటమి ప్రచారం చమర్తికి మహిళల హారతులు - ముద్దు కృష్ణారెడ్డికి బ్రహ్మరథం

ప్రజా భూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉపఎన్నికల వేళ కూటమి (తెలుగుదేశం, జనసేన, బీజేపీ) ప్రచారం ఊపందుకుంది. కూటమి అభ్యర్థి అడ్డలూరి ముద్దు కృష్ణారెడ్డి తరపున జరుపుతున్న ఇంటింటి ప్రచారం గ్రామాల్లో చక్కటి స్పందనను పొందుతోంది. ఈరోజు రాచగుడిపల్లి గ్రామ పంచాయతీకి చెందిన రాచపల్లి గ్రామంలో జరిగిన ప్రచారం హైలైట్‌గా నిలిచింది.ఈ ప్రచారానికి రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చమర్తి జగన్ మోహన్ రాజు నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు చమర్తికి హారతులు ఇచ్చి, అడ్డలూరి ముద్దు కృష్ణారెడ్డికి బ్రహ్మరథం పట్టారు. ప్రచారంలో పాల్గొన్న ఇతర నాయకుల్లో జనసేన పార్టీ పార్లమెంట్ నాయకులు యల్లటూరి శ్రీనివాసరాజు, ఆర్టీసీ మాజీ ఛైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు, మండల నాయకులు మాజీ స్టేట్ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య, టిడిపి మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, ఉపాధ్యక్షులు బొబ్బిలి రాయుడు, క్లాస్ వన్ కాంట్రాక్టర్ ఎస్. వి. రమణ ఎంపీపీ ప్రతినిధి నల్లగొండ సుబ్బారెడ్డి, నియోజకవర్గ బీసీ నాయకులు వినిగ వెంకటరమణ, ఎంపీటీసీ సుంకేసుల భాష,తదితరులు ఉన్నారు. కూటమి నాయకులు ఇంటింటి తిరుగుతూ ప్రజలతో మమేకమై, తమ అభ్యర్థిని గెలిపించాలంటూ ఓటర్లను వేడుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముద్దు కృష్ణారెడ్డిగారి గెలుపు ఒంటిమిట్ట మండల అభివృద్ధికి బీజం వేస్తుంది" అని పేర్కొన్నారు. ప్రజలకు వివరించారు -కూటమి అధికారంలోకి వచ్చినప్పుడు అమలు చేయబోయే సంక్షేమ పథకాలు, 15 నుండి ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం ఈ ప్రచార అధికారంలోకి వచ్చాక మహిళలకు ఇచ్చిన ఉచిత గ్యాస్ పథకాలను వివరించారు ఈనెల 12న జరిగే జడ్పిటిసి ఉపాయాన్ని కలలో టిడిపి అభ్యర్థి ముద్దుకృష్ణారెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి నాయకులు, రాజంపేట నియోజకవర్గానికి చెందిన ఆరు మండలాల తెలుగుదేశం అధ్యక్షులు, బీజేపీ, జనసేన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఒంటిమిట్ట బీసీ నాయకులు సుంకేసుల చౌదయ్య, హరినాథ్ రెడ్డి, శివారెడ్డి,చింత గింజల సుబ్రహ్మణ్యం, ఆలూరి వెంకటసుబ్బయ్య, జెడ్పి స్కూల్ ఛైర్మన్ షేక్ షఫీ, మామిళ్ల ఈశ్వరయ్య, బొడ్డే వెంకటరమణ నాయుడు, ముని శంకర్, వీరాంజనేయరెడ్డి, తుమ్మలకుంట ఈశ్వరయ్య,శ్రీను, కత్తి ఐవారయ, మౌలాలి, గ్యాస్ బాబయ్య, చంద్ర, రాజంపేట నియోజకవర్గం 6 మండల టిడిపి అధ్యక్షులు పార్టీ ముఖ్య నాయకులు మరియు జనసేన పార్టీ ముఖ్య నాయకులు బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# ఉప పోరు - కాంగ్రెస్ ప్రచార జోరు.రైతు రాజ్యం కాంగ్రెస్ తోనే సాధ్యం.డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



రైతు రాజ్యం కాంగ్రెస్ తోనే సాధ్యం అని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నా రు.పులివెందుల మండలం నల్లపురెడ్డి రెడ్డి పల్లె గ్రామం లో కాంగ్రెస్ నాయకులు అట్టహాసంగా ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మొయిళ్ళ శివ కళ్యాణ్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తు పై ఓటు వేసి ఘన మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు విజయ్ జ్యోతి, కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ధ్రువకుమార్ రెడ్డి లు మాట్లా డుతూ పులివెందుల మండలం ప్రధానంగా వ్యవసాయంపై ఆధారపడిన మండలం అన్నారుఏ పంటకూ గిట్టుబాటు ధర లభించడం లేదు .అది మామిడి గాని, అరటి గాని ,పొగాకు గాని ,మిర్చి గాని ,పసుపు గాని ఏ పంటకు గిట్టుబాటు లభించడం లేదు .అసలు కొనే వారే లేరు.మళ్ళీ రైతు రాజ్యంరావాలంటే కాంగ్రెస్ రాజ్యం రావాలి. కాంగ్రెస్ అధికారంలోకి రావాలంటే అది పులివెం దులతోనే ప్రారంభం కావాలి.పులివెందుల మండ లంలో గాని ,పులివెందుల నియోజకవర్గంలో గాని అభివృద్ధిలో సింహభాగం కాంగ్రెస్ పాలనలోనే జరిగింది .కాంగ్రెస్ పార్టీ అందరి పార్టీ .ఎస్సీలకు 15% రిజర్వేషన్లు ,ఎస్టీలకు 6% రిజర్వేషన్లు, బీసీలకు 25% రిజర్వేషన్లు ,ముస్లిం మైనారిటీలకు నాలుగు శాతం రిజర్వేషన్లు ,మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇవన్నీ కల్పించింది కాంగ్రెస్ పాలనలోనే.కాంగ్రెస్ పార్టీ కామదేనువు లాంటిది . కాంగ్రెస్ పార్టీ కన్నతల్లి లాంటిది. ప్రస్తుతం వైకాపా ,టిడిపి కూటమి పార్టీలు రాజకీయ కక్షలతో ప్రజలకు మనశ్శాంతి లేకుండా చేస్తున్నాయి అన్నారు .తులసి రెడ్డి మాట్లాడుతూ పులివెందుల మండలానికి జరుగుతున్నటువంటి జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో హస్తం గుర్తు మీద కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శివ కళ్యాణ్ రెడ్డి ని గెలిపించవలసిందిగా తులసి రెడ్డి పులివెందుల మండల ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి చేశారు . ఈ ప్రచార కార్యక్రమంలో,అభ్యర్థి శివ కళ్యాణ్ రెడ్డి ,కుటుంబ సభ్యులు, విజయ్ కుమార్ ,హరి ప్రసాద్ ,సంజయ్ కాంత, సి, గౌస్ పీర్, అమర్, నాగరాజు ,రమణ ,వెంకటేశు, రామాంజనేయరెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఫ్యాన్ గుర్తుకు ఓట్టేద్దాం: తుమ్మలూరు హేమంత్ రెడ్డిని ఘన మెజార్టీతో గెలిపిద్దాం

## దుష్ట శక్తులు పులివెందులను చీల్చలేరు..మన ఐక్యతను దెబ్బతీయలేరు ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



ఫ్యాను గుర్తుకు ఓటేద్దాం, మరో మారు వైకాపా గెలుపు తలుపు తడదాం,దుష్టశక్తులు పులివెందు లను చీల్చలేరు, మన వైకాపా పార్టీకి ఉన్న ఐక్యత ను దెబ్బతీయలేరు, తుమ్మలూరు హేమంత్ రెడ్డిని ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అఖండ భారీ మెజార్టీతో గెలిపిద్దామని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, రాచమ ల్లు ప్రసాద్రెడ్డి, రామ సుబ్బారెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ లు అన్నారు. బుధవారం మండలం పరిధిలోని కణంపల్లె గ్రామంలో వారు తుమ్మలూరు హేమంత్ రెడ్డి తో కలిసి ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హేమంత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఆగస్టు 12 మంగళవారం నాడు నిర్వహించే పోలింగ్ లో విరివిగా పాల్గొని ఫ్యాన్ గుర్తుపై ఓటేసి, వేయించి అత్యధిక మెజార్టీతో తుమ్మల హేమంత్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నా రు.కొన్ని దుష్టశక్తులు చాప కింద నీరులా పావులు కదుపుతున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అబద్ధపు హామీలు చెప్పి గద్దెనెక్కిందన్నా రు. ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలమైం దన్నారు. వైఎస్ కుటుంబంపై మండల ప్రజలు ఉన్న అనుబం ధాన్ని, ప్రేమను మరో మరో చాట్ చెప్పాల్సిన అవసరం ఆసన్నమైం దన్నారు. అధికారాన్ని ఉపయోగించి కూటమి నాయకులు గెలిచేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. వారి గెలుపును తిప్పి కొట్టి తుమ్మలూరు హేమంత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి మాజీ ముఖ్యమం త్రి జగన్మోహన్ రెడ్డికి, కానుక ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. అంతకుముందుగా గ్రామ ప్రజలు మహిళలు వారిని దుశ్శాలవాలతో, పులహారాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. మహిళలు మంగళ హారతులు ఇస్తూ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ వారి పల్లెలో ఘర్షణ జరిగిన మాట వాస్తవం

## రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడంతోనే ఇరువర్గాల మధ్య పరస్పర దాడి

## పులివెందు ల నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి

ప్రజాభూమి, పులివెందుల



నల్లగొండ వారి పల్లెలో ఘర్షణ జరిగిన మాట వాస్తవమేనని, ఇది పరస్పర దాడి అని పులివెందు ల నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి అన్నా రు. బుధవారం టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పోలీసులు వైకాపా నాయకులు ప్రచారం చేసుకోవడం కోసం కనం పల్లె ,కొత్తపల్లె అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. మాకు నల్లగొండువారి పల్లె లో అనుమతి ఇచ్చారు అన్నారు. కానీ కొంతమంది వైకాపా నాయకులు వేల్పుల రాము మరి కొందరు కలిసి మా పార్టీ ఏజెంట్ల దగ్గరికి వచ్చి ప్రలోభాలు పెట్టి ఒత్తిడి చేశా రన్నారు.ఇలా ఒత్తిడి చేయడం వల్లఇరు వర్గాలు ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు అన్నారు.వాళ్ళఅనుమతి అడిగిన గ్రామాల్లో ఎలాంటి గొడవలు జరగలేదు అన్నారు. అలాగే నిన్న జరిగిన గొడవలోలేని వ్యక్తుల పేర్లు పెట్టడం జరిగిందన్నా రు.మా పార్టీ కార్యకర్తపై వేల్పుల రాము కులం పేరుతో దూషించడం జరిగిందన్నారు.మేము గొడవ చేసినట్లు నిరూపిస్తే మేము దేనికైనా సిద్ధమన్నా రు.మేము ఏ గ్రామానికి వెళ్ళినా టిడిపి పార్టీలో ప్రజలు స్వచ్ఛందంగా చేరుతున్నారు.మా అధినేత పై ఇష్టానుసారం మాట్లాడితే ఉపేక్షించేది లేదన్నా రు.గాయపడిన మా కార్యకర్త పోలీసులకు ఫిర్యా దు చేయడం కూడా జరిగిందన్నారు.

ప్రజాభూమి



## వాసవి క్లబ్ శంకర్ నేత్రాలయం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం జాతీయ అందత్వ నివారణ సంస్థ. మరియు శంకర కంటి ఆసుపత్రి పెదకాకాని వారు మరియు వాసవి క్లబ్మార్కాపురం సంయుక్త ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ నందు ఉచిత కంటి శుక్లముల వైద్య శిబిరం జరిపినట్లు జోన్ చైర్ పర్సన్ కందూరి రవికుమార్, మరియు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పోలేపల్లి వెంకట లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మా సంస్థ తరపున మరి ఎన్నో సేవాకార్యక్రమాలు.నిర్వహిస్తున్నామని ముందు ముందు సామాన్యులకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.మార్కాపురం పరిసర గ్రామాల నుండి దాదాపు 215 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించటం జరిగింది. అందులో 96 మందికి శుక్లం ఆపరేషన్ (ఐ. ఓ .ఎల్) అవసరమని శంకర కంటి ఆసుపత్రి సిబ్బంది నిర్ధారించారు. వీరందరికీ ఉచితంగా బస్సు సదుపాయం, ఆపరేషన్లు, మందులు, కంటి అద్దాలు భోజన వసతి సదుపాయాలు ఉచితంగా ఉంటాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వెలుగూరి వెంకటేశ్వర్లు, గుర్రం రామారావు, గాజులపల్లి ఆంజనేయ ప్రసాద్, గార్లపాటి రామకృష్ణ ,పాదర్తి హరికృష్ణ, దోగిపర్తి బాబు మరియు ఎస్ చలపతిరావు ఎంపీహెచ్ఈఓ,ఏ. గురుస్వామి ఆప్తాలమిక్ ఆఫీసర్, సువర్ణ స్టాఫ్ నర్స్, అలాగే శంకర కంటి ఆసుపత్రి సిబ్బంది డి.రాంబాబు ఏ. రవికాంత్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.

## పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ సైదులు బాబు సేవలు అద్భుతం

### బిజెపి మైనార్టీ మోర్చా స్టేట్ వైస్ ప్రెసిడెంట్ షేక్ షబానా. వెల్లడి

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం పట్టణ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సబ్ ఇన్స్పెక్టర్ సైదులు బాబును పట్టణ పోలీస్ స్టేషన్ నందు భారతీయ జనతా పార్టీ మైనార్టీ మోర్చా రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ షేక్ షబానా సబ్ ఇన్స్పెక్టర్ సైదులు బాబును అభినందిస్తూ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా షబానా మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి నాయకత్వంలో అధికారులు నిబద్ధతతో పనిచేస్తున్నారని అన్నారు. అనేక సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రజలను గౌరవిస్తూ వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించి స్టేషన్ నుంచి తిరిగి పంపించడం అభినందనీయమని, అటువంటి మంచి అధికారి సైదులు బాబును అభినందిస్తూ సన్మానించడం నాకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. మహిళల పట్ల చూపించే గౌరవం, మహిళల సమస్యలను పరిష్కరిస్తూ మహిళలకు భద్రత పట్ల భరోసాను కల్పించే వ్యక్తి ఎస్సై అని తెలిపారు. గతంలో పోలీస్ స్టేషన్కు పలుమార్లు పలు సమస్యలపై వచ్చినప్పటికీ మహిళలకు సరైన గౌరవం అందలేదని అన్నారు. ప్రస్తుతం పట్టణ పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న సైదులు బాబు సేవలను మంచితనాన్ని అభినందించవచ్చని ఆమె అన్నారు. ఈ అభినందన సభలో మహిళలు ఉన్నారు.

## మార్కాపురం జిల్లాగా ప్రకటించాలి:

### కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణంలోని సబ్ కలెక్టర్ ఆఫీసు పరిధిలో మీడియాతో మాట్లాడుతూవివిధ పార్టీలను పాల్గొనడం జరిగింది అందులో భారతీయ కాంగ్రెస్ పార్టీ మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ మరియు సిపిఐ సిపిఎం మరియు పార్టీల నాయకులు పాల్గొనడం జరిగినది. మార్కాపూర్ ను జిల్లా చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు మీడియా సమావేశంలో వివరించడం జరిగింది మార్కాపురం జిల్లా చేయాలని ఇంతకుముందు ఉన్న ప్రభుత్వం సమయంలో జాయింట్ యాక్షన్ కమిటీ లో ఉన్నటువంటి పార్టీలలో కాంగ్రెస్ పార్టీ తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ బిజెపి పార్టీలకు నేతృత్వం వహించిన నేటి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మరియు నియోజకవర్గ సమన్వయకర్త షేక్ సైదా 65 రోజులకు పైగా జిల్లా సాధన కోసం కృషి చేశారు నాటి జిల్లా ఏర్పాటు ధర్నాలలో పాల్గొన్నటువంటి టిడిపి ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత జిల్లాను చేస్తామన్నారు కానీ ఇప్పటికీ 13 నెలలకు పైగా గడిచిన జిల్లా విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోవడం లేదు మా కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని మార్కాపురాన్ని జాప్యం లేకుండా.జిల్లా చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి మార్కాపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ ఇమ్రాన్ జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ మహబూబ్ వలి మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని జిల్లా మహిళా అధ్యక్షురాలు షేక్ రెహనా భాను గారు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది

## రాయవరంలో తల్లిపాల వారోత్సవాలు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం మండల కేంద్రం అయిన రాయవరం గ్రామంలో బి సి కాలనీలో గజ్జలకొండ సెక్టర్ పరిధిలోని అంగన్వాడి సెంటర్లో తల్లిపాల.వారోత్సవాలలోభాగంగా సెక్టార్ సూపర్వైజర్ నీలోఫర్ మేడం మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తల్లిపాలు దోహదపడతాయని శిశువు పుట్టిన దగ్గర నుంచి రెండేళ్ల వయస్సు వచ్చే వరకు తల్లిపాలు పట్టించాలన్నారు. తల్లిపాలు బిడ్డ మానసిక, శారీరకంగా ఎదుగులకు ఉపయోగపడతాయన్నారు.ప్రతి పల్లెలోనూ తల్లిపాల ప్రాముఖ్యతపై చర్చ జరగాలన్నారు. పిల్లల్లో వ్యాధినిరోధకశక్తి పెరగడానికి తల్లిపాలు ఎంతో దోహదపడతాయన్నారు ఈ కార్యక్రమం లో అంగన్వాడీ కార్యకర్త విజయలక్ష్మి .ఎం రమాదేవి టి పద్మ టీ నాగలక్ష్మి ఇంకా తల్లులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీని కలిసిన తుడా చైర్మన్

ప్రజా భూమి, విజయవాడ



మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సురేష్ కుమార్ ఐఏఎస్ గారిని విజయవాడలో తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సురేష్ కుమార్ ని దుస్సాలువతో సత్కరించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరం తుడాభివృద్ధిపై చర్చించారు. తుడా లేఔట్స్, శెట్టిపల్లి భూముల సమస్యను,తిరుపతికి ఐకాన్ గా నిర్మిస్తున్న తుడా టవర్స్ వివరాలను ప్రిన్సిపల్ సెక్రెటరీ కి వివరించారు. గత ప్రభుత్వ హయాంలో తుడా నిధులను పూర్తిగా దుర్వినియోగం చేశారని, తుడాభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ సురేష్ కుమార్ స్పందిస్తూ తుడా అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

## మోహన్ బాబువిశ్వవిద్యాలయంలోఫ్రెష్మెన్ ఇండక్షన్ ప్రోగ్రామ్ 2025

ప్రజాభూమి ,చంద్రగిరి:






నూతన విద్యార్థులను స్వాగతించడానికి మోహన్ బాబు విశ్వవిద్యాలయం ఇండోర్ స్టేడియంలో తన ఫ్రెష్మెన్ ఇండక్షన్ ప్రోగ్రామ్ 2025ను నిర్వహించింది.మోహన్ బాబు విశ్వవిద్యాలయం ఛాన్సలర్ డాక్టర్ ఎం.మోహన్ బాబు, ప్రో ఛాన్సలర్ విష్ణు మంచు,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినయ్ మహేశ్వరి, వైస్-ఛాన్సలర్ డాక్టర్ నాగరాజ్ రామారావు,రిజిస్ట్రర్ డాక్టర్ సారధి, ఫ్రెష్మెన్ డీన్ డాక్టర్ ఎన్. గిరీష్ విద్యార్థులు మరియు తల్లిదండ్రులను పలకరిస్తూ, ఎంబి విశ్వవిద్యాలయాన్ని ఎంచుకున్నందుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఇంటర్ డిసిప్లినరీ లెర్నింగ్ను అనుమతించే ఫ్లెక్సిబుల్ ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్ గురించి డీన్ అకాడెమిక్స్ డాక్టర్ పి. వెంకట్ రమణ విద్యార్థుల ప్రయోజనాలను వివరించారు.వివిధ బహుళజాతి కంపెనీలలో సంవత్సరానికి ?4 లక్షల నుండి ?60 లక్షల ప్యాకేజీలతో పనిచేస్తున్న పాత విద్యార్థుల గురించి డాక్టర్ డిల్లీ బాబు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. శిక్షణా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని, కోడింగ్ మరియు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, వ్యక్తిత్వ వికాసంపై పనిచేయాలని మరియు క్రమశిక్షణను కాపాడుకోవాలని ఆయన ఫ్రెషర్లకు సూచించారు. కెరీర్ విజయాన్ని సాధించడానికి ఇవన్నీ చాలా కీలకమని ఆయన సూచించారు.చీఫ్ గ్రోత్ %డ% స్ట్రాటజీ ఆఫీసర్ శ్రీ వికాశ్ సింగ్, యు ఎస్ ఏ లోని పెన్ స్టేట్ యూనివర్శిటీతో ఎం బి యు యొక్క మార్గదర్శక జాయింట్ డిగ్రీ ప్రోగ్రామ్ మరియు ది హిందూతో భాగస్వామ్యంతో వినూత్నమైనఎస్ టి ఈ పి ఇంగ్లీష్ ప్రోగ్రామ్ గురించి మాట్లాడారు. ప్రీ-ప్లేస్మెంట్ శిక్షణ యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కిచెప్పారు మరియు “బాగా ప్లాన్ చేసుకోండి, కష్టపడి పని చేయండి మరియు విజయం సాధించండి” అని విద్యార్థులను కోరారు.

ముఖ్య అతిథి డాక్టర్ లవణం అంబల్ల ఏటా 15 లక్షల మంది ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ల పోటీ ఉద్యోగ మార్కెట్లో వ్యక్తిత్వ నిర్మాణం మరియు ఉపాధి సామర్థ్యం గురించి నొక్కి చెప్పారు. రిక్రూటర్గా తన విస్తృత అనుభవం నుండి, శ్రీ విద్యానికేతన్ ఇంజనీరింగ్ కళాశాల నుండి 5000 మందికి పైగా విద్యార్థులు గత 15 సంవత్సరాలలో నియమించబడ్డారు, పరిశ్రమ అంచనాలను అందుకోవడానికి కృషి చేయాలని ఆయన విద్యార్థులను ప్రోత్సహించారు.డాక్టర్ ఎం. బాలాజీ కృతజ్ఞతలు తెలుపుతూ, ఛాన్సలర్, ప్రో ఛాన్సలర్, వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్, చీఫ్ గ్రోత్ అండ్ స్ట్రాటజిక్ ఆఫీసర్ మరియు అన్ని ప్రముఖులకు వారి అమూల్యమైన సహకారానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇండక్షన్ కార్యక్రమాన్ని నిర్వహించడంలో చురుకుగా పాల్గొన్నందుకు మరియు మద్దతు ఇచ్చినందుకు విద్యార్థులు, తల్లిదండ్రులు, డీన్లు, అధ్యాపకులు మరియు సిబ్బందికి కూడా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఖాళీ స్థలాల్లో భవన నిర్మాణ వ్యర్థాలు లేకుండా చూడండి.కమిషనర్ ఎన్.మౌర్య

ప్రజాభూమి,తిరుపతి




నగరంలోని ఖాళీ స్థలాల్లో భవన నిర్మాణ వ్యర్థాలు, పిచ్చి మొక్కలు లేకుండా శుభ్రంగా ఉంచాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. బుధవారం నగరంలోని అన్నారావు కూడలి, కె.టి.రోడ్డు, తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులతో పాటు, ప్రజల నుండి వచ్చిన వినతులను హెల్త్, ఇంజినీరింగ్ అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. పలు చోట్ల భవనాల వ్యర్థాలు ఉండడం, మురుగునీటి కాలువల్లో చెత్త ఉండడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. నగరంలో ఎక్కడైనా భవన నిర్మాణ వ్యర్థాలు ఉంటే వెంటనే వాటిని తూకివాకం ప్లాంట్ కు తరలించాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. ప్రజల నుండి వచ్చిన వినతులను అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అన్నారు. అనుసంధాన మార్గాల్లోని రోడ్లలో కూడా గుంతలను పూడ్చాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. చెత్త కుప్పలు ఎప్పటికప్పుడు తొలగించాలని అన్నారు. ఎవరైనా రోడ్లపై వేస్తే జరిమానాలు విధించాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, డి.ఈ.లు మధు, వెంకట ప్రసాద్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్ రవి, సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.

## వైసీపీనాయకులారా - ఆలోచించండి..! అభివృద్ధి ఆటంకాలు చేయకండి:కుంభనాగరాజు

ప్రజాభూమి ,చంద్రగిరి!



వైసీపీ నాయకులు యంయల్ఏ పులివర్తి నానిని విమర్శించే ముందు ఒకసారి ఆలోచించండని చంద్రగిరి వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ కుంభ నాగరాజు అన్నారు. వైసీపీ నాయకులు ఎమ్మెల్యే నానిని గురించి ఆవాకులు చవాకులు పేలుతుండటం పైన ఆయన మీడియా ముందు వైసిపి నాయకుల పైన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలో 2024లో జరిగిన ఎన్నికల్లో పులివర్తి నాని 40 వేల పైచిలుకు ఓట్లతో విజయం సాధించి, ఎమ్మెల్యేగా ఎన్నికైన విషయం వైసిపి వారు గుర్తుపెట్టు కోవాలన్నారు. పులివర్తి నాని ఎమ్మెల్యే అయినా, రాజకీయాలనుపక్కనపెట్టి,అభివృద్ధిపైనే దృష్టి సారించారని తెలియజేశారు.ఆయన ఇప్పటివరకు ఏ ఒక్క కార్యకర్తపైన కూడా కక్ష సాధింపు చర్యలకు పాల్పడలేదన్నది వాస్తవమన్నారు.గ్రామాల్లో రెచ్చగొట్టే రాజకీయాలు చేయలేదని,పార్టీలకు అతీతంగా అందరినీ కలుపుకొని పోతున్నారని చెప్పారు.నాని సౌమ్యమైన స్వభావం,నిబద్ధతను మీరుఆయనబలహీనతలుగా భావిస్తే సమస్యలు కొని తెచ్చుకుంటారని చెప్పారు. పార్టీలకతీతంగా అందరం కలిసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు.దయచేసి మీరు ఆయనతో కలిసి పనిచేయక పోయినా పరవాలేదు కానీ, నియోజకవర్గ అభివృద్ధినిమాత్రం అడ్డుకోవద్దని హితవు పలికారు. విద్వేషాలు రెచ్చగొట్టి ప్రశాంతమైన వాతావరణాన్ని చెడగొట్టొద్దని కోరారు. ప్రజలందరి సంక్షేమం కోసం పని చేయడానికి సహకరించండని విజ్ఞప్తి చేశారు.

## తొండవాడ రేషన్ దుకాణాన్ని తనిఖీ చేసిన ఫుడ్ కమిషన్ మెంబర్ దేవి గింజిమాల ..!

ప్రజాభూమి, చంద్రగిరి:



చంద్రగిరి మండలంలోని తొండవాడలో ఉన్న దేశం దుకాణం ను ఫుడ్ కమిషన్ సభ్యురాలు దేవి గింజ మాలతనిఖీ చేశారు.కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఎం.డి.యూ వాహనాలను నిలిపివేసి తరువాత రేషన్ దుకాణాల ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్నారు.ఈ నేపథ్యంలోఆమె రేషన్ దుకాణాలలో కార్డుదారులకు అందుతున్న నిత్యవసర సరుకులనాణ్యతను స్వయంగా పరిశీలించారు. అక్కడున్నప్రజలనునేరుగా పంపిణీ విధానం గురించి అడిగితెలుసుకున్నారు.డీలర్ చక్కెర కోసం ఎంత డబ్బులుతీసుకుంటున్నాడనిఅడగగా డీలర్ 17 రూపాయలు మాత్రమే తీసుకుంటున్నారని లబ్ధిదారులు తెలిపారు.రేషన్ షాప్ లో ప్రభుత్వం పంపిణీ చేస్తున్న బియ్యం, చక్కెరను కార్డుదారులకు పంపిణీ చేసిన ఫుడ్ కమిషన్ మెంబర్.ప్రతి నెల 1వ తేదీ నుండి 15 తేదీ వరకు కచ్చితంగా కార్డుదారులకు నిత్యవసర సరుకులుపంపిణీచేయాలి.రేషన్ డీలర్ల మీద ఏదైనా ఫిర్యాదు వస్తే తగిన చర్యలు తీసుకుంటాం. తొండవాడ రేషన్ దుకాణంలో నిత్యవసర సరుకులు పంపిణీ పై హర్షం వ్యక్తం చేసిన ఫుడ్ కమిషన్ మెంబర్ దేవి గింజిమాల.ఈ కార్యక్రమంలో జిల్లా డీఎస్ఓ శేషచల రాజు, సి.ఎస్.డి.టి సురేంద్ర, గోడౌన్ డిటి ప్రసాద్, ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## టీటీడీ ఉద్యోగులను వేధింపులకు గురి చేయవద్దు: కందారపు మురళి ..!

ప్రజాభూమి, చంద్రగిరి:(తిరుపతి)



తిరుమల తిరుపతి దేవస్థానంలో గత కొద్ది కాలంగా టీటీడీ ఉద్యోగులను యాజమాన్యం వేధింపులకు గురిచేస్తున్నదని ఈ వైఖరిని తక్షణం మానుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి ఓ ప్రకటనలో టీటీడీ యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేయడంలో అత్యుత్సాహాన్ని చూపుతున్న టీటీడీ, వారి సమస్యలను పరిష్కరించడంలో మాత్రం ముందుచూపుతో వ్యవహరించకుండా బాధ్యతా రాహిత్యంగా ఉందని మురళి ఆరోపించారు.టీటీడీలో పర్మినెంట్ ఉద్యోగులు 15 వేల మంది ఉండాల్సి ఉండగా ప్రస్తుతం కేవలం 6000 మంది ఉన్నారని సుమారు 8500 పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆరోపించారు. ఏడాదికేడాది భక్తుల సంఖ్య పెరుగుతున్నా, ఉద్యోగుల సంఖ్య కుదించుకుపోవడం దారుణమని అన్నారు. అధికారులు, సిబ్బంది పని భారంతో ఇబ్బంది పడుతున్నా వాటి గురించి చర్చించటం, ఆ అవసరాలు తీర్చటం మాని అనవసర విషయాలపై రాద్ధాంతాలు చేస్తూ ఉద్యోగులను ఇబ్బంది పెట్టటం ఓ ఆనవాయితీగా యాజమాన్యం మార్చుకోవడం దురదృష్టకరమని అన్నారు. స్విమ్స్ ఆసుపత్రిలో 35 మంది ఉద్యోగులకు అన్యమతస్తులు అంటూ నోటీసులు జారీచేసి వేధింపులకు గురిచేస్తూ సర్టిఫికెట్లు చూపించమని, పాఠశాలలకు వెళ్లి తనిఖీలు చేస్తూ మానసిక ఇబ్బందికి టీటీడీ విజిలెన్స్ విభాగం వారు గురి చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. టీటీడీ లోని అన్ని విభాగాలలోని ఉద్యోగుల్లో యాజమాన్యం పట్ల తీవ్రమైన అసంతృప్తి ఏర్పడిందని ఆరోపించారు. సమస్యలనుపరిష్కరించటం చేతగాక, ఉన్న ఉద్యోగులలో కొందరిని వివరణ కూడా కోరకుండా స్వల్ప కారణాలతో సస్పెన్షన్లు, షోకాజ్ నోటీసులు పేరిట ఇబ్బందులు పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.ఇటీవల కాలంలో 18 మందికి పైగా ఉద్యోగులను సస్పెండ్ చేయడం, పలువురికి షోకాజ్ నోటీసులు ఇవ్వడం జరిగిందని వివరించారు. వత్తిడి కారణంగా అనేకమంది ఉద్యోగులు అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని అన్నారు. చిన్న వయసులోనే గుండెపోటు కు గురై ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు.తక్షణం యాజమాన్యం ఈ వైఖరిని మానుకోకుంటే ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని కందారపు మురళి ఆ ప్రకటనలో హెచ్చరించారు.

## తనపల్లి లో సురేష్ ఫ్యూయల్ పెట్రోల్ బంక్ ప్రారంభం

ప్రజాభూమి, తిరుపతి రూరల్




తిరుపతి రూరల్ మండలం తన పల్లి పంచాయతీలో ఇండియన్ ఆయిల్ సహకారంతో సురేష్ ఫ్యూయల్ నూతన పెట్రోల్ బంకును ఘనంగా ప్రారంభించారు. ఇటీవల కాలంలో యువతతో పాటు గ్రామ ప్రజలకు సేవ చేయడానికి చైర్మన్ సురేష్ రెడ్డి నిర్మించిన సురేష్ ఫుడ్ అండ్ బెవరేజెస్ సంస్థ దిగ్విజయంగా నడుస్తున్నది. ఈ సంస్థ ద్వారా అనేకమంది ఉపాధి కల్పిస్తున్నారు. అందులో భాగంగా సురేష్ ఫ్యూయల్స్ నూతన పెట్రోల్ బంక్ ను బుధవారం ఉదయం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ రొమ్మాల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా నూతన పెట్రోల్ బంకును ప్రారంభించామని గతంలో ఏ విధంగా అయితే వినియోగదారులు ఆదరణలు చూసామని, ఇప్పుడు వినియోగదారులకు నాణ్యమైన కల్తీ లేని పెట్రోలను అందజేస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరు తమను తమ కుటుంబ సభ్యులు లాగా ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సురేష్ రెడ్డి కుటుంబ సభ్యులు గ్రామస్తులు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at Y.S.R. and published at D.No.30-251, WARD NO.4, BUDDAYAPALLE VILLAGE, CHINNACHOWK editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDYRNI.NO:APTEL/25/A1220 CELL: 9502116677